సూర్య
www.suryaa.com

18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 225
శనివారం | 7 జూన్ 2025 | హైదరాబాద్
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి పూర్తి, చిత్త ఉ.10.07 వర్జ్యం సా.4.20 నుంచి 6.06 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.28 నుంచి 7.12 వరకు

## శతాబ్దపు కల
# సాకారమైన వేళ

### చినాబ్‌పై చికుబుకు రైలు ప్రయాణం

- ప్రపంచంలోనే ఎత్తైన వంతెన ప్రారంభం
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ
- కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానమే లక్ష్యం
- రూ.40 వేల కోట్లతో జమ్మూలో అభివృద్ధికి బాటలు
- ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలవంచదని స్పష్టీకరణ





శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెన ను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. కట్‌ఢా నుంచి కశ్మీర్‌కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది.

## కృష్ణా-గోదావరి డెల్టాకు
# తక్షణం నీరివ్వండి

- తుఫాన్లు ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాలి
- శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్-వాటర్ మేనేజ్‌మెంట్
- 365 రోజులు పంటలతో పచ్చగా ఉండాలి
- జలవనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- బుడమేరులో పూడిక తొలిగించాలని అధికారులకు సీఎం ఆదేశం
- పిజియో మీటర్లు, సెన్సర్ల కొనుగోలుకు రూ.30 కోట్లు కేటాయింపు



2 లో

కృష్ణా, గోదావరి డెల్టాలో పంటల సాగు వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్లు కంటే ముందుగానే పంటలు చేతికొచ్చేలా పంటల సాగు కాలంలో మార్పులు తీసుకురావాలని సూచన చేశారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జలవనరుల సమర్ధ వినియోగం.. ఈ 3 అంశాలపై అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా... 3 పంటలు నిరంతరం పండించేలా చూడాలన్నారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- సెన్సెక్స్ 746 పాయింట్లు, నిఫ్టీ 252 పాయింట్లు జంప్
- నిఫ్టీ బ్యాంక్ సూచీ ఆల్ టైమ్ హైకి చేరిక
- బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, ఆటో షేర్లలో భారీ కొనుగోళ్లు
- మార్కెట్ సానుకూలత కొనసాగుతుందని నిపుణుల అంచనా

## దేశంలో 5,000 దాటిన కొవిడ్ కేసులు



6 లో

- క్రమంగా పెరుగుతున్న కొవిడ్ కేసులు
- 24 గంటల్లో నలుగురు మృతి
- కేరళలోనే అత్యధిక కేసులు

## జీ-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం



6 లో

- ప్రధాని మోడీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్
- కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సు

## అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన

- అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరిసర ప్రాంతాల్లో కొత్త సొబగులు
- రాష్ట్రాన్ని పర్యాటక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్



2 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ఏడేళ్ల తర్వాత మెగా
# డిఎస్సీ చేపట్టాం!

- పకడ్బందీగా పరీక్ష ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు
- ఇకపై ప్రతి ఏటా డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం
- పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించాం
- విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



2 లో

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా అత్యధికంగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ చేపట్టామని, ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

## ఈ ప్రాజెక్టు చట్ట
# విరుద్ధం



7 లో

- బనకచర్ల ప్రాజెక్ట్ అంతర్ రాష్ట్ర జలవిధానానికి వ్యతిరేకం
- ప్రాజెక్టు నిర్మాణానికి మా ప్రభుత్వం అంగీకరించదు
- బనకచర్లపై ఘాటుగా స్పందించిన మంత్రి ఉత్తమ్

## ఉద్యోగులకు బాసటగా
# ప్రజా ప్రభుత్వం..!

- దీర్ఘకాలంగా పెండింగ్ సమస్యలకు మోక్షం
- రెండు డీఏల చెల్లింపుకు అంగీకారంతో ఊరట
- త్రిసభ్య కమిటీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలను సైతం పరిశీలించాలి
- అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు.



7 లో

## అంతా ఇంతే!




ఆర్థిక రాజధానిని చేస్తారా సార్

## రాజన్న కోడెలపై
# రాజకీయం వద్దు

- 10 ఏళ్ల పాలనలో మీరేం చేశారో చెప్పగలరా?
- గత ప్రభుత్వంలో వేములవాడకి నిధులు ప్రకటించి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు?
- మీ వల్లే కోడెలకు నేడు ఈ దుస్థితి కోడెల మృతిపై మేము వెంటనే స్పందించాం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



7 లో

## అది బీఆర్ఎస్ కాదు,
# దెయ్యాల రాష్ట్ర సమితి

- తిరుమల మాదిరిగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం
- మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పాం
- సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదు
- ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లో లాక్కుంటామని మేం అనడం లేదు
- గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నాం : సీఎం రేవంత్



3 లో

యాదాద్రి జిల్లాలో సీఎం రేవంతడ్డి ఇవాళ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు.

## స్టార్ లింక్‌కు
# కేంద్రం అనుమతి

- భారత్‌లో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలు
- డాట్ నుంచి లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్ లింక్
- ఇప్పటికే 100కు పైగా దేశాల్లో సేవలు




6 లో

దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ లైసెన్స్ జారీ చేసింది. కంపెనీ దరఖాస్తు చేసుకున్న 15 నుంచి 20 రోజుల్లోగా ట్రయల్ స్పెక్ట్రమ్‌ను మంజూరు చేస్తామని డాట్ వర్గాలు తెలిపాయి.

## అప్కాబ్ చైర్మన్‌గా గన్ని ప్రమాణ స్వీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అప్కాబ్ చైర్మన్ గా గన్ని వీరాంజనేయులుని నియమించడంతో శుక్రవారం ఉదయం 7.55 నిమిషాలకు కుటుంబ సభ్యులు, తెలుగుదేశం అభిమానులు తోడురాగా అప్కాబ్ సిబ్బంది సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులు అభిమానులూ, అధికారులు నడుమ గన్ని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అప్కాబ్ సిబ్బంది అయిన ఎం.డి ఎస్ ఆర్ రెడ్డి గారు, సి జి ఎం, డి జి ఎం మరియు ఎ జి ఎం లతో పరిచయ కార్యక్రమంలో పాల్గొని మనందరం కలిసికట్టుగా పనిచేసి అప్కాబ్ అభివృద్ధికి తోడ్పడదామని అన్నారు. ముందుగా అప్కాబ్ ఆవరణలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పదవీ భాధ్యతల అనంతరం సెంట్రల్ మానిటరింగ్ యూనిట్(సి సి కెమేరా యూనిట్)ను ప్రారంభించి తదుపరి అంతర్జాతీయ కోఆపరేటివ్ సంవత్సరం సంధర్భంగా ఆవరణలో మొక్క నాటారు.

## రెండో రోజు మసులా బీచ్ ఫెస్ట్‌కు పోటెత్తిన పర్యాటకులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెండో రోజు బందరు బీచ్ లో ఫుడ్ కోర్టులు కిటకిట లాడా యి., సీ కయాకింగ్‌కు మంచి ఆదరణ లబించింది. వాలీబాల్ పోటీలను ప్రజలు తిలకించారు. కబడ్డీకి పట్టం కట్టారు. అమ్యూజ్ మెంట్ కు,, ప్యారా గ్లైడింగ్, హెలీ రైడ్‌కు విపరీతమైన డిమాండ్ నెలకొన్నది.సాయంత్రం కురిసిన చిరుజల్లులతో ప్రజలు సేద తీరారు. చల్లని సాయంత్రం వేళ బీచ్ పరిసరాలు వర్షం రాకతో ఆహ్లాదంగా మారాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల రద్దీని గమనించి ఎక్కడికక్కడ పక్కాగా ఏర్పాట్లు చేసింది.

# కృష్ణా-గోదావరి డెల్టాకు తక్షణం నీరివ్వండి

**● తుఫాన్లు ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాలి ● శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్-వాటర్ మేనేజ్‌మెంట్ ● 365 రోజులు పంటలతో పచ్చగా ఉండాలి ● జలవనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● బుడమేరులో పూడిక తొలిగించాలని అధికారులకు సీఎం ఆదేశం ● పిజియో మీటర్లు, సెన్సర్ల కొనుగోలుకు రూ.30 కోట్లు కేటాయింపు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణా, గోదావరి డెల్టాలో పంటల సాగు వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్లు కంటే ముందుగానే పంటలు చేతికొచ్చేలా పంటల సాగు కాలంలో మార్పులు తీసుకురావాలని సూచన చేశారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జలవనరుల సమర్ధ వినియోగం.. ఈ 3 అంశాలపై అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా... 3 పంటలు నిరంతరం పండించేలా చూడాలన్నారు. భూగర్భ జలాల వివరాలు తెలుసుకునేందుకు ఉపయోగించే పిజియో మీటర్లు, ఇంకా ఏడబ్ల్యుఎస్ సెన్సర్లు రాష్ట్రంలో కొన్ని చోట్ల పనిచేయకపోవడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణం నూతన పరికరాలు కొనుగోలు చేసేందుకు రూ.30 కోట్లు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నిర్వహణా లోపాలు సరిచేసుకుని వాటర్ ఆడిట్ శాస్త్రీయంగా చేపట్టాలని చెప్పారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలో నిర్మించాల్సిన అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు.

**భూగర్భ జలాల వివరాలతో బులిటెన్లు :**

శుక్రవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి జలవనరుల లభ్యతను బట్టి నీటి సమర్ధ వినియోగం జరగాలి. భూగర్భ జలాలు 20 మీటర్ల కన్నా తక్కువ ఉన్న మండలాలు, 8-20 మీటర్ల మధ్య భూగర్భ జలాలు ఉన్న మండలాల వివరాలు అందించాలి. బేసిన్లు, జిల్లాల వారీగా, సెంట్రల్-లోకల్ బులిటెన్లు రిలీజ్ చేయాలి. రాష్ట్రంలో సగటు భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. సీలేరు నీరు కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలి. హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలి. వెలిగొండ స్టేజ్ 1 పనులు 2026 జూన్ కల్లా పూర్తి కావాలి. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండి. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టండి. బుడమేరు ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడికతీత, ముళ్ల కంపలు తొలిగించండి. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా... ఆ నీటితో 3, 4 ఏళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్మెంట్ జరగాలి. క్రాప్ ప్యాట్రన్ మార్చి... తడి-ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ప్లాన్ రూపొందించండి. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలి. అని చెప్పారు.

**పోలవరం-బనకచర్లకు త్వరలో టెండర్లు**

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి అటవీ-పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితరాలు అన్నీ అనుకున్న సమయానికల్లా జరగాలని, భూసేకరణకు కూడా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని చెప్పారు. అలాగే, టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం ఈ నెలాఖరు కల్లా పూర్తి కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

**బనకచర్లకు రుణ సమీకరణ ఇలా :**

జలహారతి కార్పొరేషన్ కింద పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా, దీనికోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపించింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.81,900 కోట్ల వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు, హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేయనున్నారు.

**ఈ ఏడాది చివరికల్లా డయాఫ్రమ్ వాల్ :**

మరోవైపు పోలవరం ప్రాజెక్టు సివిల్ నిర్మాణం పనులు ఇప్పటివరకు 81.70 శాతం పూర్తయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 3.84 శాతం పనులు మాత్రమే చేయగా, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో 5.93 శాతం పనులు జరగడం విశేషం. డయాఫ్రమ్ వాల్ 64 శాతం, బట్రెస్ డ్యామ్ 91 శాతం, ఇసుక గట్టి పరిచే వైబ్రో కంప్రాక్షన్ పనులు 54 శాతం పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికల్లా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కానుంది. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు పనులు అనుకున్న సమయానికి పూర్తయ్యేలా కాంట్రాక్టర్లతో చర్చించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, సీఎం కార్యదర్శి రాజమౌళి, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీసీ ఎల్ ఏ జయలక్ష్మి హాజరయ్యారు.

## మసులా బీచ్ ఫెస్టివల్‌లో హెలీ రైడ్స్ ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధానప్రతినిధి : మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్-2025 లో భాగంగా హెలీ రైడ్స్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ లో బీచ్ పరిసర ప్రాంతాలతోపాటు మసులా బీచ్ కి వచ్చే పర్యాటకులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఈవెంట్ గా గుర్తింపు పొందిన ఈ ఫెస్టివల్ జూన్ 5 నుంచి 8 వ తేదీ ఆదివారం వరకు కొనసాగనుంది. మొట్టమొదటి సరిగా మన రాష్ట్రం లో కయాకింగ్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విదేశాలను తలపించేలా వాటర్ స్పోర్ట్స్ కేంద్రంగా మసులా బీచ్ ఫెస్ట్ దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకే బీచ్ వేదికగా సాంస్కృతిక, సాహస, మరియు క్రీడ కార్యక్రమాలు నిర్వహించి పర్యటక అభివృద్ధికి దిశగా మచిలీపట్నం బీచ్ అడుగులు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ కృషి ఎనలేనిదని కొనియాడారు.. కయాకింగ్ క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ నిర్వాహకులు పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో మొదట 14 ఏళ్ల బాలుర 500 మీటర్ల కాయకింగ్ విభాగంలో చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన సౌరబ్ సాహు, తమిళనాడు రాష్ట్ర నికి చెందిన రియాస్ ఖాన్, మొహమ్మద్ ఇర్ఫాన్ వరుసగా మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు,బాలికల 14ఏళ్ల విభాగంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన చరిత శ్రీ, మహారాష్ట్ర కు చెందిన సాయి క్షీర్యజ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వర్షిత వరుస మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు.

## కేడర్‌కి జనసేన హెచ్చరిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్టీ లైన్ దాటవద్దు అంటూ త్న పార్టీ నేత్లకు జ్నేన హెచ్చిక్లు జారీ చేసింది.. ఈ మేర్కు త్న అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక లేఖ పోస్ట్ చేసింది . కొందరు నేతలు పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, పార్టీ లైన్ తప్పుతున్నారని లేఖలో పేర్కొన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సభల్లో, సమావేశాల్లో తెలియజేస్తున్న విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. ఈ లేఖ జనసేన కేంద్ర కార్యాలయం, మంగళగిరి నుంచి పొ్ల క్ల్యాణ్ రాజ్కీయ కార్ర్యద్శ్హి పి. హరిప్రసాద్ పేరుతో విడుదలైంది. జనసేన పాలసీపైనా, జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనుసరిస్తున్న విధానాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషి, పార్టీ వ్యూహాల గురించి మన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సభలు, సమావేశాలలో ఎప్పటి కప్పుడు తెలియజేస్తునే ఉన్నారు. అయినా అక్కడక్కడ కొందరు నాయకులు పార్టీలైన్‌ను విస్మరించి మాట్లాడుతున్నారు. ఆ మాటలు ఇటు ప్రజలలోను, అటు పార్టీ శ్రేణుల్లోనూ అపోహలు రేకెత్తిస్తున్నాయి. పార్టీ లైన్ దాటి మాట్లాడే వారు కఠిన చర్యలకు గురి కావలి ఉంటుందని తెలియజేస్తున్నాం. అని జనసేన విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# ఏడేళ్ల తర్వాత మెగా డిఎస్సీ చేపట్టాం!

**● పకడ్బందీగా పరీక్ష ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు ● ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం ● పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించాం ● మొట్టమొదటి సారిగా 4 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి ● నూరు శాతం అక్షరాస్యతకై ప్రాజెక్ట్ ● విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా అత్యధికంగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ చేపట్టామని, ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, వయోజన విద్య, సమగ్రశిక్ష ఉన్నతాధికారులతో 4గంటలకు పైగా సుదీర్ఘంగా వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎటువంటి సమస్యలు తలెత్తకుండా డిఎస్సీ పరీక్ష ప్రక్రియను ప్రారంభించిన అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. డిఎస్సీ పరీక్షకు తొలిరోజు ఉదయం 88శాతం, సాయంత్రం సెషన్ లో 86శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు తెలిపారు. అకడమిక్ క్యాలెండర్, లీప్ యాప్ కూడా సిద్ధం చేశామని చెప్పారు. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహణ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి విద్యాప్రమాణాలను మెరుగుపరుస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. అంతిమంగా రాబోయే నాలుగేళ్లలో ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తేవడమే తమ లక్ష్యమని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను కూడా విజయవంతంగా ప్రారంభించామని తెలిపారు. 27వేలమందికిపైగా స్కూల్ అసిస్టెంట్ల బదిలీలను ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా చేపట్టాం. ఇదివరకెన్నడూ లేనివిధంగా 4వేలమందికి పైగా టీచర్లకు స్కూల్ అస్సిటెంట్లు గా ప్రమోషన్లు కూడా ఇస్తున్నామని తెలిపారు. ఎటువంటి రాజకీయజోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ మేరకు పూర్తి పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్లు ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో 15 - 59 సంవత్సరాల వయస్సు గలవారిలో ఇప్పటికీ 81లక్షలమంది నిరక్షరాస్యులుగా ఉండటంపై మంత్రి విస్మయం వ్యక్తంచేశారు. భారదేశంలోనే వయోజన విద్యలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉన్న నేపథ్యంలో ఇకపై మిషన్ మోడ్ లో వయోజన విద్యా కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఉల్లాస్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ ఏడాది మార్చిలో 3.95లక్షల మందికి అక్షరాస్యత పరీక్షలు నిర్వహించగా, 3.53లక్షలమంది (90.12%) మంది పాసయ్యారని తెలిపారు. వయోజన విద్యా విభాగంలో 247 పోస్టులకుగాను 109 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా మంత్రి దృష్టికి తేగా, నూరుశాతం లక్ష్యాన్ని సాధించగలిగే అంకితభావం కలిగిన వారిని మాత్రమే పాఠశాల విద్యాశాఖ నుంచి తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో టాప్-3 రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ఉండాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సప్లయ్ డిమాండ్ కు అనుగుణంగా స్కిల్లింగ్ ఎకోసిస్టమ్ ను ఏర్పాటుచేయాలని, నైపుణ్యం యాప్ ను అప్ గ్రేడ్ చేయాలని స్కిల్ డెవలప్ మెంట్ అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. నైపుణ్యం పోర్టల్ లో అభ్యర్థుల నమోదు, శిక్షణ, సామర్థ్య పరీక్ష, సర్టిఫికేషన్, ఉద్యోగ కల్పన, పరిశ్రమల అనుసంధానం, పరిశ్రమల్లో ఖాళీల వివరాలు మొదలైన వాటిని పొందుపర్చాలని అన్నారు. సెక్టార్ వైజ్ ప్లేస్ మెంట్స్, జాబ్ మేళాల వివరాలను కూడా ఇందులో పొందుపర్చాలన్నారు. నైపుణ్యం యాప్ ద్వారా ఈ ఏడాది 6,83,052మంది దరఖాస్తు చేసుకోగా, 6,45,163మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామని, వారిలో 77,703మందికి ఉద్యోగాలు లభించాయని ఎపిఎస్ఎస్డిసి సిఇఓ గణేష్ కుమార్ తెలిపారు.

రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం సెంటర్లను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆటిజం తో బాధపడుతున్న వారి తల్లిదండ్రులకు ఊరట కలిగించేలా ఈ సెంటర్లలో నిపుణులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు. ఆటిజం పై ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల కమిటీ సలహాలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ కిట్స్ అన్ని త్వరితగతిన విద్యార్థులకు అందేలా చూడాలని సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాస్ ను ఆదేశించారు.

ఉన్నత విద్యపై మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తూ... యూనివర్సిటీల నుంచి విద్యార్థులు బయటకు వచ్చేటప్పటికే సరైన నైపుణ్య శిక్షణ పొంది ఉద్యోగం సాధించే దశకు చేరుకోవాలని అన్నారు. ఇందుకు అవసరమైన నైపుణ్యశిక్షణ కార్యక్రమాలను కాలేజ్ స్థాయిలోనే పెద్దఎత్తున చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ యూనివర్సిటీల విసి పదవులకు సెర్చి కమిటీల ద్వారా సాధ్యమైనంత త్వరగా పేర్లు సూచించాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తిని కోరారు. చైర్మన్ స్పందిస్తూ... ఈనెలాఖరులోగా ఆయా వర్సిటీలకు సెర్చికమిటీ సిఫారసులను పంపిస్తామని తెలియజేసారు. వివిధ యూనివర్సిటీల చట్టాలను సమీక్షించి అతి త్వరలో ఏకీకృత చట్టాన్ని తీసుకురావాలని మంత్రి సూచించారు. ఇందులో గవర్నింగ్ బోర్డ్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ, అకడమిక్ కౌన్సిల్ మొదలగు విభాగాలు ఉంటాయని మధుమూర్తి మంత్రికి వివరించారు. ఎప్ సెట్, లా సెట్, పిజి సెట్ వంటి ప్రవేశ పరీక్షలను నిర్ణీత క్యాలెండర్ ప్రకారం నిర్వహిస్తున్నామని, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం కాలేజీలు ప్రారంభం అవుతాయని తెలియజేసారు. విద్యార్థుల నమోదు కై అపార్ ఐడి 98శాతం పూర్తిచేశామని, త్వరలో నూరుశాతం పూర్తిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఐఎస్ బి, ట్రిపుల్ ఐటి, ఇంగ్లీషు అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ), సౌత్ ఏషియన్ యూనివర్సిటీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ అండ్ రీసెర్చి (నైపర్) ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో ఫారిన్ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులపై మంత్రి సమీక్షించారు. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు కు అడ్డంకిగా ఉన్న జాయింట్ సర్టిఫికేషన్ ఆఫ్ డిగ్రీస్ (జేసిడి) నిబంధనలను సడలించే అంశం పై చర్చించారు. నాణ్యత పై ఎటువంటి రాజీ లేకుండా ప్రైవేట్ కాలేజీలకు ఇచ్చే ఎన్ఓసి లు మరింత సులభతరంగా అందజేయాలని ఆదేశించారు. అలాగే ట్రిపుల్ ఐటి కనిగిరి ఏర్పాటు పై సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కళాశాల విద్య డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్తా, ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి, ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మెగా డీఎస్సీ 2025




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినది : ఏపీలో మెగా డీఎస్సీ 2025 పరీక్షలు నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతున్నాయి. ఈ సంద్రభంగా సీఎం చంద్ర్బాబు ప్రీక్ష్లు హాజ్రవుతున్న డీఎస్సీ అభ్యర్థుల్కు ఎక్స్ (ట్విట్ట్) వేదిక్గా ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ మేర్కు ృా 2025 ఉపాధ్యాయ నియామక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు! అంటూ ఆయ్న ట్వీట్ చేశారు. అలాగే మంత్రి నారా లోకేష్ కూడా అభ్యర్థుల్కు శుభ్కాంక్ష్లు తెలిపారు. ఇక్, ఈ రోజు ప్రారంభమైన ఈ పరీక్షలు ఈ నెల 30 తేదీ వరకు కొనసాగుతాయి. ఈ మెగా డీఎస్సీ కోసం రాష్ట్రవ్యాప్తంగా 137, ఇతర రాష్ట్రాల్లో 17 మొత్తం 154 పరీక్షా కేంద్రాల్లో ప్రతిరోజూ రెండు షిఫ్టులలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం షిఫ్టు 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్టు 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని అధికారులు తెలిపారు.

## పొగాకు,కొబ్బరి పంటలకు బీమా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని కొబ్బరి, పొగాకు రైతులకు ఈ ఏడాది నుంచి పంటల బీమా వర్తించనున్నది. గతేడాది మామిడిని పంటల బీమా లోకి చేర్చిన రాష్ట్రప్రభుత్వ ం..కేంద్రం ప్రతిపాదనతో ఇప్పుడు కొబ్బరి, పొగాకును కూడా పంటల బీమా పరిధిలోకి తెచ్చింది. పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమాలో ఈ పంటలను చేర్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖతో ఎంపానల్ అయిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కొబ్బరి, పొగాకు పంటలకు బీమా అమలుకు టెండర్లు పిలిచింది. శుక్రవారం బిడ్లను ఖరారు చేయనున్నది. ప్రభుత్వ ఆమోదంతో అవార్డు నోటీసు జారీ చేయనున్నది. కొబ్బరి బీమా వర్తింపజేయడానికి 2025 ఖరీఫ్‌లో ఏడు జిల్లాల్లోని మూడు క్లస్టర్లు, పొగాకు(వ్ఫసీవీ)కు 2025-26 రబీలో ఆరు జిల్లాల్లోని మూడు క్లస్టర్లను అర్హత ప్రాంతంగా గుర్తించింది. బీమా ప్రయోజనాల కోసం నోటిఫైడ్ ఏరియాల్లోని రైతులు, కౌలు సాగుదారులు వివరాలు నమోదు చేసుకోవాలి. ప్రీమియంలో తన వాటాను రైతు చెల్లిస్తే.. సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి.

# జూన్ 19న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన

**● అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరిసర ప్రాంతాల్లో కొత్త సొబగులు ● సరికొత్తగా దర్శనమివ్వనున్న హేవలాక్ వంతెన, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం ● చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా ఏర్పాట్లు, సందర్శకులకు మెరుగైన వసతుల కల్పన ● రాష్ట్రాన్ని పర్యాటక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో,, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన ప్రతిష్టాత్మక అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 19న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరిలు శంకుస్థాపన చేయనున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా మంజూరైన రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు జరగనున్నాయని మంత్రి చెప్పారు. పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తద్వారా గోదావరి పరిసర ప్రాంతాలు సరికొత్త సొబగులు సంతరించుకోనున్నాయని, చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనతో పాటు మంచి అనుభూతిని అందిస్తామని మంత్రి దుర్గేష్ వివరించారు. 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జిని ఆధునీకరిస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. హేవలాక్ వంతెన ప్రాంతంలో జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హోలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నామని వివరించారు. హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ ను మరింతగా అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని మంత్రి పేర్కొన్నారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. పుష్కరాల రేవులో ఏడాది పొడవునా పవిత్ర స్నానాలు ఆచరించేలా, ఆధ్యాత్మికత స్ఫురించేలా, మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చుట్టూ ఉన్న ఆలయాలను ఆర్కిటెక్చరల్, డిజైన్ లతో సౌందర్యవంతంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. భారతదేశపు అతి పెద్ద నర్సరీలో ఒకటైన కడియం నర్సరీకి పర్యాటక శోభ తెచ్చి సమీపంలోని గోదావరి కాలువ తదితర చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు పూర్వ వైభవం తేవాలని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు. గోదావరి చుట్టు ప్రక్కల పర్యాటకులు ఆహ్లాదంగా సేదతీరేలా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఆస్వాదించేలా, కాలువలో పడవపై షికారు చేసే విధంగా తీర్చిదిద్దనున్నామన్నారు.అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖ ద్వారం, ఎత్తన రాజగోపురంతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తెమ్మ దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దనున్నామన్నారు. అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఆలయ రాజగోపురం ఆధునీకరించనున్నామని వివరించారు.

## తోతాపురికి మద్దతు ధర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కష్టకాలంలో మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో తోతాపూరి రకం మామిడికి మద్దతు ధరను ప్రకటించింది. తోతాపూరి రకానికి టన్నుకు మద్దతు ధర 12 వేల రూపాయలుగా నిర్ణయించింది. ఇందులో మామిడి జ్యూస్ ఫ్యాక్టరీలు 8 వేల రూపాయలను మామిడి రైతులకు అందజేస్తారు. మరో నాలుగు వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించడంతో మామిడి రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రైతులు ఉత్సాహంతో మామిడి పంటను కోయడానికి సిద్ధమవుతున్నారు. రష్యా-ఉకయిన్ యుద్ధం, పాలస్తీనా యుద్ధం కారణంగా చిత్తూరు జిల్లా నుంచి గత మూడు సంవత్సరాలుగా మామిడి పండ్ల ఎగుమతి ఆగిపోయింది. దీంతో ఫ్యాక్టరీలలో మామిడి నిల్వలు పేరుకుపోతున్నాయి.

# 8 జిల్లాలతో విశాఖ ఆర్థిక ప్రాంతం..!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ రాజధాని అమరావతితో పాటు ఉత్తరాంధ్రను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా ఉత్తరాంధ్రలోని విశాఖ కేంద్రంగా భారీ ఆర్థిక ప్రాంతం(ఎకనమిక్ రీజియన్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖతో పాటు దాని చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాలతో దీన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఇవాళ అమరావతిలో జరిగిన నీతి ఆయోగ్ భేటీలో సీఎం చంద్రబాబు ఈ మేరకు కీలక నిర్ణయాలు ప్రకటించారు. గ్రోత్ ఇంజన్ గా విశాఖ ఆర్థిక ప్రాంతం 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి లక్ష్యంతో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని అధికారుల్ని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం జిల్లాల్ని అభివృద్ధి చేస్తారు. ఈ 8 జిల్లాల్లో ఆర్థిక కార్యకలాపాలను ముమ్మరం చేస్తారు. ఇందుకోసం ఆయా జిల్లాల్లో లక్ష ఎకరాలు గుర్తించాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతం 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా ఉన్న విశాఖ ప్రాంతంలో 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని తెలిపారు. 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు. 6 పోర్టులు, 7 మ్యానుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. పోర్ట్స్, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలిక వసతుల కల్పన... ఇలా 7 గ్రోత్ డ్రైవర్లను నిర్ణయించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లింలకు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.



# హైడ్రా కూల్చివేతలు..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే ప్యాట్నీ నాలా వెంట నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. కంటోన్మెంట్ పరిధిలో తొలిసారి హైడ్రా కూల్చివేతలు చేస్తోంది. గురువారం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్తో కలిసి క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. పలు నిర్మాణాలతో ప్యాట్నీ నాళా కుచించుకుపోయినట్లు గుర్తించారు. ఈ కారణంగా భారీ వర్షాలు కురిస్తే.. కంటోన్మెంట్ ముంపు భారిన పడుతుందని భావించి ఈ మేరకు కూల్చివేతలు చేపట్టారు. కంటోన్మెంట్ అధికారుల సహకారంతో ప్యాట్నీ నాళా వెంట నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు.కాగా అల్వాల్లోని చిన్నరాయుని చెరువులో ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఉదయాన్నే బుల్డోజర్లు, ఎక్స్కావేటర్లతో చిన్నరాయుని చెరువు వద్దకు చేరిన హైడ్రా సిబ్బంది చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవనాలను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో నిర్మాణదారులకు, హైడ్రా అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసులు మోహరించారు. ఎఫ్టీఎల్ పరిధిలో భవన నిర్మాణాలపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో కూల్చివేతలు చేపట్టారు.కాగా నిజాం కాలంలో 20 ఎకరాల పైచిలుకు విస్తరించిన అల్వాల్ చెరువు.. ఇప్పుడు 9 ఎకరాలకు పరిమితమైపోయింది. మానవ నిర్మితమైన ఈ చెరువు.. ఒకప్పుడు పశువులు, పక్షులకు ఆవాసంగా.. తాగునీటి అవసరాలు తీర్చే కల్పతరువుగా ఉండేది. ఇప్పుడు తన ప్రభావాన్ని క్రమంగా కోల్పోతూ వస్తోంది. గృహ సంబంధ వ్యర్థాలు, కాలుష్యకారకాలు పెరిగి.. చెరువు మొత్తం మురికికూపంగా మారిపోయింది. ఆక్రమణలతో కుచించుకుపోయింది.

హైడ్రా హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలను తొలగించడం, చెరువులను రక్షించడం, నగరాన్ని వరదల నుంచి కాపాడడం వంటి పనులు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రాను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణల నుంచి కాపాడేందుకు ఇప్పటికే వందల సంఖ్యలో కట్టడాలను కూల్చివేసింది. మరోవైపు హైడ్రా రాజకీయంగా కూడా హాట్ టాపిక్ అయ్యింది.



# అది బీఆర్ఎస్ కాదు, దెయ్యాల రాష్ట్ర సమితి

- తిరుమల మాదిరిగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం
- మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పాం
- సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదు
- ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదు
- గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నాం : సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: యాదాద్రి జిల్లాలో సీఎం రేవంతడ్డి ఇవాళ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. యాదాద్రి జిల్లాలో సీఎం రేవంతడ్డి దాదాపు రెండు వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తిరుమలాపూర్ బహిరంగ సభలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియచెప్పారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాల విషయానికొస్తే.. 'తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. యాదాద్రి పేరుని యాదగిరిగుట్టగా మార్చాం. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట అభివృద్ధి. టీటీడీ మాదిరిగా వైటీడీ ఏర్పాటు చేశాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపుర నిర్మాణం. కొండపై భక్తులు నిద్రించేలా, ఆటోలు నడిచేలా చేశాం. త్వరలో యాదగిరిగుట్ట ఆలయ కమిటీ ఏర్పాటు. స్థానిక విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి తీసుకెళ్తాం.' అని సీఎం చెప్పారు. గంధమల్ల ప్రాజెక్టును గతంలో ఎందుకు పూర్తిచేయలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్, గత బీఆర్ఎస్ సర్కారుని నిలదీశారు. ఇంకా సభలో సీఎం ఏం మాట్లాడారంటే.. 'నల్లగొండ రైతుల కష్టాలు తీర్చుతాం. కమీషన్ల కోసమే గత ప్రభుత్వం కాళేశ్వరం కట్టింది. మూసీ ప్రక్షాళన చేసి చూపిస్తాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. పేదల ఇళ్లు కూలగొడుతున్నామంటూ విష ప్రచారం చేశారు. మూసీ నది ప్రక్షాళనను అడ్డుకుంటున్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. సబర్మతి, గంగ నదులు ప్రక్షాళన చేస్తున్నప్పుడు.. మూసీ ప్రక్షాళన ఎందుకు చేయకూడదు?. మూసీ ప్రాంతంలో ప్రజల కష్టాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. నల్గొండ జిల్లా రైతులు బాగుపడకూడదనే కెసిఆర్ ఎస్ఎల్బీసీని గత బిఆర్ఎస్ కుట్ర. ప్రభుత్వం పట్టించుకోలేదు'. అని సీఎం రేవంత్ అన్నారు. అటు ప్రతిపక్షపార్టీ గత ప్రభుత్వంపై పైన సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. అది బీఆర్ఎస్ కాదు.. అది (దెయ్యాల రాజ్య సమితి)పార్టీ అంటూ రేవంత్ విమర్శలు చేశారు. భారత రాష్ట్ర సమితిలో దెయ్యాలు ఉన్నాయని కవితే అన్నారు. ఇంటి ఆడబిడ్డే దెయ్యాలు ఉన్నాయి అంటే నోరు విప్పని పరిస్థితి..కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేర దాటేవరకు తరిమికొట్టాలి.. పదేళ్లపాటు తెలంగాణను దోచుకుతిన్నారు. బంగారు తెలంగాణ ముసుగులో బొందలగడ్డ చేశారు. తెలంగాణను బొందలగడ్డ చేసిన ప్రతి వెధవ మాట్లాడుతున్నాడు. తెలంగాణను రూ.8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో పడేశారు. పదేళ్లు దోచుకుతిన్న మీరా.. నన్ను ప్రశ్నించేది?. యాదగిరిగుట్టలో అపచారం వల్లే గత ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంది. గతంలో చేసిన పాపాల వల్లే కిందపడి మక్కెలు ఇరగ్గొట్టుకున్నారు. వాసాలమర్రిని ఆదర్శ గ్రామం చేస్తామని చెప్పి ఇళ్లు కూల్చేశారు. ఎర్రవల్లికి రోడ్డు వేసుకునేందుకే వాసాలమర్రిని కూల్చేశారు' అని రేవంత్ విపక్ష బీఆర్ఎస్పై ధ్వజమెత్తారు.

# మెడపై తుపాకీ పెట్టినా
# నిజాలే చెబుతా

## కమిషన్ విచారణపై ఈటల



హైదరాబాద్, జూన్ 6: కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారు అని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు.మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా వాల్యూతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడి హెట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడి హెట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టెక్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు.మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఉద్యమకారులను దూరం కాకుండా చూసుకోవాలి

- ఉద్యమకారులకు న్యాయం చేస్తేనే కాంగ్రెస్ పునాదులు మరింత పటిష్టమవుతాయి
- ఉద్యమకారుల హామీలు నెరవేరిస్తేనే కాంగ్రెస్ విజయం
- పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్‌ను గెలిపించారు
- గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు
- గత ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు ఒక శాతం ఓట్ల తేడానే
- ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి కి కాంగ్రెస్ పార్టీ విజయం లో ముఖ్య భూమిక ను పోషించింది తెలంగాణ ఉద్యమ కారులు కాంగ్రెస్ పార్టీ కి బిఆర్ఎస్ పార్టీ కి మధ్య ఓట్ల శాతం తేడా చూస్తే మనకి అర్థం అవుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచింది ఎక్కువ సీట్లు రూరల్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలవటం జరిగింది. దానికి ప్రధాన కారణం రూరల్ ప్రాంతాల్లో తెలంగాణ ఉద్యమం బలంగా ఉండటం ఉద్యమ కారులు కాంగ్రెస్ కి మద్దతు గా నిలవటం. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి చూస్తే మనకి అర్థం అవుతుందనీ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వునాదులు గట్టి గా మారాలంటే తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను అమలు చేయాలి. 2014 లో కాంగ్రెస్ పార్టీ ఓటమి కి ప్రధాన కారణం తెలంగాణ ఉద్యమ కారుల ను నిర్లక్షం చేయటమే.కాంగ్రెస్ పార్టీ లో ఉద్యమ నేపథ్యం ఉన్న నాయకులు తక్కువ గా ఉండటం . ఉద్యమ నేపథ్యం ఉన్న నాయకులు కి ఎక్కువ ప్రాధాన్యత ను ఇవ్వక పోవటం.ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలైన తరువాత నే కాంగ్రెస్ పార్టీ వునాదులు కదిలి నాయి ఓటు బ్యాంకు తగ్గింది అనే వాస్తవాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు గ్రహించాలి.కాంగ్రెస్ పార్టీ లోని అనేక మంది సీనియర్ నేతలు ఓటమి కి ప్రధాన కారణం తెలంగాణ ఉద్యమం యొక్క ప్రభావం ఉద్యమ కారులు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆవేదనతో కెసిఆర్ ఓటమి లో తెలంగాణ ఉద్యమ కారుల పాత్ర ప్రధానంగా ఉందని చెప్పక తప్పదు.అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన కెసిఆర్ ను తెలంగాణ ఉద్యమ కారులు ఓడించారు అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రహించాలన్నారు. తెలంగాణ ఉద్యమ కారులు సంఖ్యా పరంగా తక్కువ గానే ఉంటారు వాళ్ళని పట్టించు కోక పోయిన ఏమి కాదు అని కాంగ్రెస్ పార్టీ నేతలు భావించుకుంటే అది పొరపాటు గత ఎన్నికల ఫలితాలను ఒక సారి విశ్లేషణ చేయండి. ప్రతి ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయగల శక్తి తెలంగాణ ఉద్యమ కారుల కి ఉన్నది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పోరాట స్ఫూర్తిని తెలంగాణ సమాజం గ్రహించింది. రాజకీయ నాయకులు ను కంటే తెలంగాణ ఉద్యమ కారుల ను తెలంగాణ సమాజం ఎక్కువ గా నమ్ముతుంది★ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలహీనం కావటానికి ప్రధాన కారణం లోకల్ గా ఓటు బ్యాంకు ను కోల్పోవటం కోల్పోయిన ఓటు బ్యాంకు ను వర్గాలను దగ్గరికి తీసుకోక పోవటం.

గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ కి దగ్గరయ్యారు కెసిఆర్ కు దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచిన ఉద్యమ కారులు ను దూరం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉన్నది తెలంగాణ ఉద్యమ సమయం నుండి కాంగ్రెస్ కి దూర మైన తెలంగాణ ఉద్యమ కారులు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు.వారిని శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు దారులు గా నిలువుకోవాల్సిన భాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉన్నది. ★రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు దగ్గాలంటే తెలంగాణ ఉద్యమకారుల మద్దతు తప్పనిసరిగా కావాలి. ఉద్యమ కారుల మద్దతు లేకుండా మెజారిటీ సీట్లు రావటం అసాధ్యం. ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు పై జూన్ 2 ప్రకటన చేస్తారని ఎదురు ఉద్యమ కారులందరూ ఆశతో ఎదురు చూసారు కానీ ఉద్యమ కారుల ప్రస్తావన చేయనందుకు చాలా ఆవేదన చెందుతున్నారు★. ఇదే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ఉద్యమ కారులు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కి దూరమవుతారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా నష్ట పోయేది కాంగ్రెస్ పార్టీ. ఇప్పటి కైన తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. నేటి ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం పై ఆర్థిక భారం కుండా హామీలను నెరవేర్చ వచ్చు. ఇప్పటి కైన తెలంగాణ



ప్రభుత్వం ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు పై స్పష్ట మైన ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

1. ఒక కమిటీ నీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి. దీనికి ఎటువంటి ఆర్థిక భారం లేదు.
2. సంక్షేమ పథకాల లో 20 శాతం ( ఇందిరమ్మ ఇళ్లు. రాజీవ్ యువ వికాసం) కోటాను ఉద్యమ కారుల కి కేటాయించాలి.దీనికి ఆర్థిక భారం లేదు.
3. 250 గజాల ఇంటి స్థలం.ప్రభుత్వ భూములు వేల ఎకరాలు ఉన్నాయి.దీనికి ఆర్థిక భారం లేదు..
4. సాంస్కృతిక విభాగం లో ఉద్యమ కళా కారుల కి ఉద్యోగాలు.ప్రభుత్వం అనేక ఉద్యోగాలను రికట్ చేస్తుంది.
5. సంక్షేమ బోర్డు ఏర్పాటు.అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు.దీనికి ఆర్థిక భారం ఎక్కువ ఉండదు.

# ముద్రగడ పద్మనాభంకు క్యాన్సర్..



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం క్యాన్సర్ బారిన పడ్డారని ఆయన కుమార్తె క్రాంతి తెలిపారు. తన తండ్రికి సరైన వైద్యం అందడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కుమారుడు గిరి పట్టించుకోకుండా బంధించాడని ఆరోపించారు. తన తండ్రికి మెరుగైన చికిత్స అందించాలని ఆమె కోరుతున్నారు. నాన్నను కలవడానికి అన్న అనుమతించట్లేదని వాపోయింది.



# దండిగా ధర.. అడుగడుగునా దగా.. ఎంత మోసం..!

- పసిడి వ్యాపారంలో పక్కా దగా
- జోరుగా జీరో వ్యాపారం
- చోరీ నగలు కొనుగోలు చేస్తున్న వైనం
- తరుగు పేరుతో పెద్ద ఎత్తున మోసం
- తూకంలోనూ చేతివాటం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంట్రో.... బంగారు నగలు తయారీలో వర్తకుల దోపిడీ మూడు వూలు ఆరు కాయల చందంగా తరుగు దగ్గర నుంచి మజూరి వరకు బంగారు వ్యాపారులు వినియోగదారులను ఎడాపెడాదోచేస్తున్నారు. నగల తయారీలో రాగి, వెండి ఎక్కువగా కలిపి బంగారం రేటు వసూలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నగల తయారీలో మాసాలు జరుగుతున్న తనిఖీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జువెలరీ షావుల యాజమాన్యం అనుసరిస్తున్న అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వ ఆదాయానికి రూ.. కోట్లలో గండిపడుతోంది. కొంతమంది వ్యాపారులు అక్కడక్కడ దొంగ బంగారాన్ని కూడా కొనుగోలు చేసి దాన్ని కరిగించి రూపురేఖలు మార్చి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఘనులు కూడా ఉన్నారు. అక్రమార్కుల వల్ల పసిడి జీరో వ్యాపారం లోకి వెళ్ళిపోయింది. హాల్ మార్క్ నిర్ణయించే బి ఎస్ ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం కూడా సక్రమంగా పనిచేయకపోవడంతో అక్రమార్కుడు ఇష్టారాజ్యంగా చెల రేగిపోతున్నారు.. మెరుగు పేరుతో బంగారాన్ని బాగా కరగదీసి ఎగరేసుకుపోతున్నారు. అలా కరగదీసిన బంగారు 70 శాతం పసిడి, మిగిలింది కల్తీ ఉంటున్నట్లు తెలుస్తోంది. దీంతో నమ్మకం, నకిలీ ఒకటిగా మారాయనే విమర్శ వినవస్తోంది.......

వినియోగదారుని నమ్మకంపైనే అధారపడి నడిచే బంగారం నగల తయారీ, విక్రయాల్లో కల్తీ రాజ్యమేలుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పట్టణాల్లో నాణ్యతలేని బంగారం,కాకి బంగారం విక్రయాలతో, కొనుగోళ్లతో ప్రజలు మోసపోతున్నారు. వ్యాపారులు నాణ్యత తక్కువగా ఉన్న బంగారం వినియోగదారులకు అంటగడుతూ.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. బంగార వ్యాపారులు చాలా మంది రసీదులు ఇవ్వకుండా ప్రభుత్వ పన్నులు కూడ ఎగవేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం ఖజానాకు కోట్లాది రూపాయలు కన్నం పడుతోంది. అంతేకాక వాణిజ్య పన్నుల శాఖ పన్నుల చెల్లింపులోనూ, ఆదాయ పన్నుల చెల్లింపులోనూ, ఎగనామం పెడుతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బంగారం నగల హాల్మార్క్ నిర్ణయించే బిఎస్ఐ స్టాండర్డ్ బంగారం తనిఖీ కేంద్రం సక్రమంగా పని చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెరసి కల్తీ ఎక్కువగా ఉండి బంగారం శాతం తక్కువగా ఉన్న నగలు కొనుగోలు చేసి ఈ ప్రాంత ప్రజలు మోసపోతున్నారు. ఒకప్పుడు కులవృత్తికి పరిమితమైన బంగారం నగల తయారీలో వివిధ వర్గాల వ్యాపారులు రంగప్రవేశం చేశారు. దానికి తోడు జిల్లా కేంద్రాల్లో కార్పొరేట్ సంస్థలు వెలిశాయి. దీంతో కులవృత్తిని నమ్ముకున్న కంసాలీలు కూలీలయ్యారు. బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారుల దుకాణాల్లో రోజువారీ కూలీలుగా పొట్టపోసుకుంటున్నారు. కంసాలీల పనితనాన్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారులు సిండికేట్గా మారి, దోపిడీకి పాల్పడుతున్నారు. బంగారం తూకంలో కూడ మోసం జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఎక్కడ బంగారం సొత్తు చోరీ జరిగిన ఉమ్మడి జిల్లాలో కొంతమంది వ్యాపారులనే తీసుకువెళ్లడం జరుగుతోంది. తరచూ భారీ ఎత్తున రికవరీలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో బంగారం వ్యాపారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాపారంలో ఎలాంటి రిజిష్టర్లు నిర్వహించడం లేదని తెలుస్తోంది

కల్తీ బంగారంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన బంగారం 24 క్యారెట్లు ఉండి. 100 శాతం ఫిట్నెస్ కలిగి ఉండాలి. బంగారు నగలలో బంగారం శాతం 91.6 నాణ్యత కలిగి ఉండాలి. అలాగే 22 క్యారెట్స్ కలిగి ఉండాలి. ఎందుకంటే బంగారు నగలు తయారు చేసేటప్పుడు అతకడం కోసం అందులో రాగి, వెండిని కలువుతారు. అయితే ప్రస్తుతం కెడియం అనేలోహన్నికలువుతున్నారు. కెడియం కలపడం మూలంగా అతుకు వేసిన చోట తెలువురాకుండా ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో బంగారు నగల తయారీలో రాగి, వెండి శాతంఅధికంగాఉంటుందని విమర్శలున్నాయి. ఏరోజుకు ఆరోజు బొంబాయి నుంచి వచ్చే బంగారం ధర, ఆర్నమెంట్ ధర ప్రకారం బంగారం విక్రయాలు జరగాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ బొంబాయి రేటుకంటే తక్కువ రేటుకే బంగారం విక్రయిస్తారు. కారణం కల్తీ ఎక్కువగా ఉంటుందని సమాచారం. ఈ ప్రాంతంలో తయారు చేసిన ఆభరణాలలో 80 శాతానికి మించి బంగారం ఫిట్నెస్ ఉండడం లేదని ప్రజలు చెబుతున్నారు. 18 క్యారెట్లు మాత్రమే ఇస్తున్నారని కొంతమంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బంగారంలో రాగిశాతం ఎక్కువ కలువుతున్నారు. దాంతో ప్రజలు మోసపోతున్నారు.

**68 శాతమే బంగారం :** ఇటీవల కొంతమంది మహిళలు తమ బంగార వస్తువును కరిగించి మరో వస్తువును తయారు చేయించుకోవడం ఈ ప్రాంతంలో ఆనువాయితీగా మారింది.. ఇందుకోసం కోసం బంగారం కరిగించే వ్యక్తుల వద్దకు వెళుతున్నారు. ముఖ్యంగా బంగారం తయారీ పనుల్లో పేరుగాంచిన కంసాలి మాత్రమే అందులో ఉన్న లోపాలను వెంటనే గుర్తిస్తారు. బాపట్ల, పల్నాడు ప్రాంతాల్లో కొంతమంది మహిళలు పాత బంగారాన్ని కరిగించి కొత్త వస్తువులు తయారు చేయించేందుకు. కంసాలి వద్దకు వెళ్లగా ఆ వస్తువును చూసి కంసాలి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే అందులో 70 శాతంకు మించి బంగారం లేదు. ఆ వస్తువును విజయవాడ హాల్మార్క్ సెంటర్కు పంపి తనిఖీ చేయించగా 4 గ్రాముల బంగారంలో బంగారం శాతం 68.12రాగా, రాగి శాతం 16.47, వెండి శాతం 15.23 మాత్రమే ఉంది. దీంతో పాత బంగారాన్ని కలిగించిన మహిళలుఆ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిసింది గతంలో ఆ వస్తువును విక్రయించిన వ్యాపారి రసీదు ఇవ్వకపోవడంతో ఆ వ్యాపారిని ప్రశ్నించే అవకాశం లేకుండాపోయింది.

**నగల తయారీలో తరుగు పేరుతో మోసం :** నగల తయారీలో తరుగు పేరుతో ప్రధానంగా మోసం జరుగుతుంది. పాత నగలు తీసుకువెళ్లి వ్యాపారికి ఇచ్చినప్పుడు అందులో 10 నుంచి 20 శాతం తరుగుతీసి 80 శాతం బంగారానికే లెక్క కడుతున్నారు. అలాగే కొత్తగా 10 గ్రాముల బంగారం వస్తువు కొనుగోలు చేసినప్పుడు అందులో నగ తయారీ సమయంలో బంగారం వృథాగా పోతుందని, తరుగు ఉంటుందని, 9 గ్రాములే లెక్కకట్టి ఇస్తున్నారు. ఇది చిన్న చిన్న దుకాణాలు మొదలు, కార్పొరేట్ దుకాణాల వరకు ఇదే పథకం ఉన్నప్పటికీ ఇక్కడే బంగారం తరుగులో మోసం జరుగుతోందని గుర్తించాలి. ప్రధానంగా బంగారు నగలలో బంగారం శాతం తక్కువగా ఉండి, రాగి శాతం ప్రమాణాలకు మించి ఉంటుందనే అనుమానాలు ఉన్నాయి. అయితే తక్షణం నాణ్యత పరీక్షించుకోవడానికి సరైన హాల్మార్క్ నిర్ధారిత కేంద్రం లేనందున, బంగారం ప్రమాణం నిర్ణయించలేకపోతున్నారు. కొంతమంది వ్యాపారులు ప్రయివేట్ హాల్మార్క్ రసీదులు ఇచ్చినప్పటికీ ఆ హాల్మార్క్ సెంటర్లో కూడా వ్యాపారులు చెప్పిన బంగారం శాతం నమోదు చేసి ఇస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. హాల్మార్క్ సెంటర్లలో కూడా అక్రమాలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది.

కొంతమంది వ్యాపారులు సిండికేట్ మారి బంగారం కొనుగోలు దారులను దగా చేస్తున్నారు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి వంటి పట్టణాల్లో కొంతమందిబడా బంగారం వ్యాపారులు సిండికేట్గా మారి వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం పేరుతో అందరూ కలిసి వెళ్తారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన చందంగా ఇక్కడి వ్యాపారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై కొడుతున్నారు. దాంతో తమ చీకటి వ్యాపారానికి రాచబాట వేసుకుంటున్నారు. ప్రధానంగా ఇతర వృత్తులకు చెందిన వ్యాపారులు ఈ వ్యాపారంలో అడుగుపెట్టి కల్తీమయం చేశారని, కుల వృత్తిపైనే ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వృత్తిదారులు అంటున్నారు. బంగారం వృత్తిదారులు లక్షలు పెట్టుబడి పెట్టే స్థోమతలేక, భారీ భవనాలు, సెట్టింగులు, ప్రచారం, వినియోగదారులకు అప్పులు పెట్టే ఆర్థిక వెసులుబాటులేకపోవడంతో చితికిపోతున్నారు. బడా వ్యాపారుల వద్ద కూలీలుగా మారు తున్నారు. ఈ వ్యాపారంలో కల్తీచేసే కొంతమంది కోటీశ్వర్లు కాగా నమ్మకంగా వ్యాపారం చేసే కొంతమంది వ్యాపారులు దివాలా తీసిన వారు కూడా లేకపోలేదు. కొంతమంది చిరువ్యాపారులు వ్యాపారనమ్మకం పాటించడంతోనే గుంటూరు, తెనాలి వంటి పట్టణాల్లో బంగారం అమ్మకాలకు గిరాకీ ఉందని చెప్పకతప్పదు

**తూకం ఏదైనా.. మోసం అదే తీరు :** గుంటూరుకు చెందిన కొందరు స్థానికంగా ఒక బంగారు దుకాణంలో ఆభరణాలు కొనుగోలు చేశారు. కొనుగోలు సమయంలో సంబంధిత ఆభరణాలలో బంగారు, రాగి శాతాలను దుకాణం వారు సూచించిన విధంగా ధరను చెల్లించారు. దుకాణం వారు చెప్పినట్లు ఆభరణాలలో బంగారు, రాగి శాతం కచ్చితంగా ఉన్నాయా? లేదా? అని పరీక్ష చేయిస్తే బిల్లులో ఇచ్చిన దానికంటే రాగి శాతం పెరిగి బంగారం తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని నిఘా విభాగం అధికారులకు ఫిర్యాదు చేసి సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా కొనుగోలుదారులు నిత్యం మోసపోతున్న సంఘటనలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాధారణంగా మారాయి. అవగాహన లేకపోవడంతో ఈ మోసాలు బహిర్గతం కావడం లేదు.

**కాటాలను మిల్లీగ్రాముల నుంచి పరీక్షించే యంత్రం :** గుంటూరు నగరంతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పట్టణాల్లో బంగారం దుకాణాలు ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక తూనికలు-కొలతలు యంత్రాలు అందుబాటులోకి వచ్చినా కొందరు దుకాణదారులు ఇప్పటికీ మోసం చేస్తూనే ఉన్నారు. బంగారం గ్రాము ధర రూ.5వేలకుపైగా ఉండటంతో వినియోగదారులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. తూకాల్లో మోసాలు తగ్గినా ఆభరణాల తయారీలో వాడే బంగారం నాణ్యత, రాగి శాతం, రాళ్ల బరువు, తరుగు తదితర అంశాల్లో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ఐటీ ఇంజినీరుకు అనుమానం రావడంతో పరీక్ష చేయించగా రాగి, బంగారం బరువు ఎంత ఉందో కచ్చితంగా తేలింది. ఈమేరకు బిల్లుల్లో పేర్కొన్న వివరాలు సరిపోల్చి మోసం జరిగిందని గుర్తించి ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేసే వారికి అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ నష్టపోతూనే ఉన్నారు. తూకం విషయమై తూనికలు, కొలతలు శాఖ ఆకస్మిక తనిఖీలు, రెగ్యులర్గా తూకం యంత్రాలను పరిశీలించడం ద్వారా తూకం మోసాలకు అడ్డుకట్ట పడింది. ఏడాది కాలంలో బంగారం దుకాణాల్లో వివిధ అంశాల్లో లోపాలు గుర్తించి 34 కేసులు నమోదు చేసి రూ.3.48 లక్షలు అపరాధ రుసుం విధించారు. అదేవిధంగా బంగారం దుకాణాల్లో 920 కాటాలను పరిశీలించి సరిచేశారు.

**బిల్లులు లేకుండా విక్రయాలు .. :** బంగారం కొనుగోలు చేసే క్రమంలోవినియోగదారులు వారికి సమీపంలోని పట్టణాల్లోని దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. కొందరైతే పన్నులు చెల్లించకుండా కొంత తగ్గుతుందన్న ఉద్దేశంతో స్థానిక దుకాణాల్లో బిల్లులు లేకుండా కొనుగోలు చేస్తున్నారు. ఈక్రమంలో వ్యాపారులు కొనుగోలుదారులను సులభంగా మోసం చేస్తున్నారు. 22 క్యారెట్ స్వచ్ఛతతో ఉన్న బంగారం ఇస్తున్నామని వ్యాపారులు చెప్పి ఆమేరకు సొమ్ము వసూలు చేస్తున్నారు. అయితే ఇది 18 నుంచి 22 క్యారెట్ల మధ్య స్వచ్ఛత ఉన్నట్లు పలు సందర్భాల్లో తనిఖీ అధికారులు గుర్తించి దుకాణదారులపై కేసులు నమోదు చేస్తున్నారు. అయితే నగరాలు, పెద్ద పట్టణాల్లో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నా వినుకొండ, మాచర్ల, రేపల్లె, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో తరచూ తనిఖీలు జరగడం లేదు. బంగారు ఆభరణాలు తయారు చేసే క్రమంలో కలువుతున్న మిశ్రమాలు కూడా బిల్లుల్లో సక్రమంగా నమోదు చేయడం లేదు. బంగారం పరిమాణం ఎక్కువగా చూపి, రాగి, ఇతర మిశ్రమాల పరిమాణం తక్కువగా చూపి వ్యాపారులు ఎక్కువగా మోసం చేస్తున్నారు. ఒక గ్రాము బంగారం తేడా వస్తే వినియోగదారులు రూ.5వేలకుపైగా మోసపోతున్నారు. ఇప్పటికైనా కొనుగోలుదారులు బిల్లులో సూచించిన విధంగా బంగారం, ఇతర మిశ్రమాల బరువు కచ్చితంగా ఉన్నాయా? లేదా? అని సరిచూసుకుని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తూనికలు, కొలతలు శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఒక మిల్లీగ్రాము బరువు కూడా కచ్చితంగా కాటాలు తూచే విధంగా నిబంధన అమలులో ఉంది. ఇది బంగారం దుకాణాల్లో కచ్చితంగా అమలుచేయాలి.

**అప్రమత్తతతోనే అడ్డుకట్ట :** ఒక మిల్లీగ్రాము బరువు కూడా తూచే యంత్రాలను కచ్చితంగా వాడుతున్నారో లేదో పరిశీలించాలి. మనం కొనుగోలు చేసే ఆభరణంలో రాళ్ల బరువు, నికరమైన బంగారం బరువు కచ్చితంగా తెలుసుకోవాలి. రాళ్లకు చెల్లించే సొమ్ము తక్కువగా బంగారం ధర ఎక్కువగా ఉన్నందున రాళ్ల బరువు బంగారంలో కలిపేఅవకాశమున్నందున రెండింటిబరువుకచ్చితంగా తెలుసుకోవాలి. బిల్లులో నమోదుచేసిన బరువు మేరకు ఆభరణం ఉందాలేదాచూసుకోవాలి. మనం కొనుగోలు చేసే బంగారం స్వచ్ఛత 24 క్యారెట్ నుంచి 18 క్యారెట్లలో ఏ నాణ్యత కలిగి ఉందో నిర్ధారించుకోవాలి. ఇందుకు యంత్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. తక్కువకు వస్తుందని, మనకు తెలిసినవారే అని జాగ్రత్తలు తీసుకోకుండా బంగారం కొనుగోలు చేయడం మంచిది కాదు.

### ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం ఎన్ విడియా సంస్థతో

# ప్రభుత్వం కీలక ఒప్పందం

- 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ, 500 ఏఐ స్టార్టప్‌లకు లబ్ధి
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పందం



ఉండవల్లిః దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంప్యూటింగ్ సంస్థ ఎన్ విడియా(ఎన్విడియా)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా(ఎన్విడియా) ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్ ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయబోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు. రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్శిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్వేర్ ప్లాట్ఫామ్ లు, హార్డ్వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్టు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్ల అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే అడ్వాన్స్డ్ ఏఐ రీసెర్చ్ హబ్గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది.

ఈ కార్యక్రమంలో ఎన్ విడియా సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేష్ మహబాల, ఏవీపీ ప్రైమస్ పార్ట్ నర్ శ్రీమతి సుమన్ కసానా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్‌గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
7 జూన్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# ప్రపంచాన్ని భయపెట్టే కొత్త యుద్ధం!

"అగ్రో టెరరిజం" అనే పదం ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న ఒక అత్యంత ప్రమాదకరమైన, దీర్ఘకాలిక ప్రభావాలను కలిగించే సామాజిక, ఆర్థిక మరియు ఆహార భద్రతా విపత్తుగా పరిగణించబడుతుంది. ఈ సంభావ్య ప్రమాదం, రైతులు తమ పొలాల్లో విత్తిన విత్తనాల నుండి మొదలై, దేశాల ఆర్థికవ్యవస్థలు దెబ్బతిన్నంత వరకు విస్తృతంగా ప్రభావం చూపగలదు. వ్యవసాయం మీద ఉద్దేశపూర్వకంగా జరిపే దాడులు, అంటే ముఖ్యంగా పంటలను, పశువులను, నీటి వనరులను లేదా వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను ధ్వంసపరిచే ప్రయత్నాలు, అగ్రో టెరరిజం పరిధిలోకి వస్తాయి. ఇవి సామాన్యంగా శత్రు దేశాలను లేదా అంతర్జాతీయంగా ప్రత్యర్థుల ఆర్థిక వ్యవస్థలను అస్తవ్యస్తం చేయడానికి చేసే కుట్రగా పరిగణించబడుతుంది. వ్యవసాయ రంగం అంటే, దేశపు జనాభా ఆహారభద్రతకు మూలాధారం కావడం వల్ల దీన్ని లక్ష్యంగా ఎంచుకుని దాడి చేయడం వల్ల విపరీతమైన మానవ విపత్తులు సంభవించవచ్చు. ఒక చిన్న వైరస్ను కానీ, కొత్త విత్తనజాతిని కానీ, నీటిలో కలిసే విషకర రసాయనాలను కానీ మూడవ పక్షం ప్రయోగించగలదని, ఈ ప్రక్రియ పద్ధతిగా మారుతుందంటే ఎంతటి భయంకర పరిణామాలు ఉంటాయో ఊహించడమే కష్టం.

చైనా లాంటి దేశాలు గత కొన్ని సంవత్సరాలుగా తమ శక్తిని కేవలం సైనికంగా కాక, బయో టెక్నాలజీ, ఫుడ్ సెక్యూరిటీ రంగాల్లోను విస్తరించడం ప్రారంభించాయి. ఇది కేవలం అభివృద్ధి దిశగా తీసుకునే అడుగు కాక, వ్యూహాత్మకంగా ఇతర దేశాల వ్యవసాయ రంగాన్ని బలహీనపర్చే కుట్రలుగా కూడా భావించబడుతోంది. చైనాలో నిర్వహించబడుతున్న కొన్ని గోప్య ప్రయోగాలు, ముఖ్యంగా జెనెటికల్ మాడిఫైడ్ ఆర్గనిజంలపై ప్రయోగాలు, అవి ఇతర దేశాల్లోకి అక్రమంగా ప్రవేశించేందుకు మార్గాలు, ఇంకా ఎక్స్పోర్ట్స్ పేరుతో కొందరు రవాణా చేసే నకిలీ విత్తనాలు వంటి అంశాలు ఇది అగ్రో టెరరిజానికి ఎలా మారుతుందో వివరంగా అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు, భారత్లో కొన్ని ప్రాంతాల్లో రైతులు దిగుబడి ఆశిస్తూ కొంతకాలంగా వినియోగించిన కొన్ని విత్తనాలు అసలు ధృవీకరించబడని చైనా మూలాలవిగా తేలాయి. వీటివల్ల పంటలు పూర్తిగా నాశనమయ్యాయి, దాని ఫలితంగా రైతుల ఆర్థిక నష్టమే కాకుండా, సమాజంలో ఆహార కొరత కూడా ఏర్పడే పరిస్థితి వచ్చింది.

అగ్రో టెరరిజం అనేది కేవలం ఉగ్రవాద సంస్థల వల్లే జరగకపోవచ్చు. కొన్ని దేశాలు ఆర్థిక పోటీ, వ్యూహాత్మక ఆధిపత్యం సాధించడానికి కూడా వ్యవసాయ రంగంపై ప్రయోగాత్మక దాడులకు పాల్పడే అవకాశాలున్నాయి. ఈ తరహా అఘటిత సంఘటనలు నిశ్శబ్దంగా జరుగుతాయి, అవి చట్టపరంగా నిరూపించలేనివిగా ఉండవచ్చు కానీ, వాటి ప్రభావం మాత్రం అసాధారణంగా తీవ్రంగా ఉంటుంది. ఈ అగ్రో టెరరిజానికి గల ప్రాథమిక లక్ష్యం దేశ ప్రజలకు ఆహారభద్రతపై నమ్మకం కోల్పోవడాన్ని కలిగించడం, వ్యవసాయ రంగాన్ని స్థంభింపజేయడం, రైతులను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి, ఆ దేశంలో సామాజిక స్థిరతను కల్లోలపరచడం. ఇది కేవలం దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల మీదే కాక, అంతర్జాతీయ మార్కెట్లలో ఒక దేశ ఉత్పత్తులపై నమ్మకాన్ని తగ్గించడంలో భాగంగా కూడా ఉండవచ్చు. ఉదాహరణకు, ఒక దేశంలోని పండ్లలో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చేసినట్లయితే, ఆ దేశ ఎగుమతులు నిలిచిపోతాయి, కరెన్సీ డాలర్లలో మిలియన్ల నష్టం సంభవిస్తుంది. ఇలా ఇది వ్యూహాత్మకంగా నిర్వహించే నిదానమైన యుద్ధ విధానంలా మారుతుంది.

ఇలాంటి ఉదాహరణలు చైనాపైనే కాక, పలు దేశాల చర్యల ద్వారానూ మనం గమనించవచ్చు. కానీ చైనాను ప్రస్తావించడానికి ముఖ్య కారణం,ఆ దేశం వ్యవసాయ ఉత్పత్తులు, జెనెటిక్స్, బయోటెక్నాలజీ రంగాల్లో భారీగా ఇన్వెస్ట్ చేస్తూ ఇతర దేశాలపై ఆధిపత్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇవి ఎటువంటి స్థాయిలో దుర్వినియోగానికి దారితీస్తాయో చెప్పడం కష్టం. వాస్తవంగా కొన్ని నివేదికల ప్రకారం, చైనా కొన్ని సందర్భాల్లో ఇతర దేశాల నుండి విత్తన నమూనాలను సేకరించి వాటిపై ప్రయోగాలు నిర్వహించి వాటిని తిరిగి మార్కెట్లో వదిలే ప్రయత్నాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది ఒకరకంగా బయోలాజికల్ వార్లాంటి పరిణామాలకు దారితీయగలుగుతుంది. ఇక పశువుల వ్యాధులు, వాటిపై వైరస్ల ప్రయోగాలు కూడా వ్యవసాయ ఉగ్రవాదంలో భాగమే. ఉదాహరణకు, ఓ దేశంలో పాడి పశువుల మీద వైరస్ విస్తరించి చేస్తే, పాల ఉత్పత్తి, మాంస ఉత్పత్తి దెబ్బతింటుంది, ఇది ఆహార భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది.

అగ్రో టెరరిజం అనే అంతర్జాతీయ ముప్పును ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు గట్టిగా, సమన్వయపూర్వకంగా, శాస్త్రీయంగా, రాజకీయంగా, సామాజికంగా ముందడుగు వేయాలి. ఇది ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా పెట్టుకొని జరిగే ముప్పుగా కాక, ప్రపంచ వ్యవసాయ వ్యవస్థను దెబ్బతీయగల సామర్థ్యంతో కూడిన అంతర్జాతీయ సవాలుగా చూడాలి. అగ్రో టెరరిజాన్ని ఎదుర్కొనేందుకు ప్రపంచం అనుసరించాల్సిన మార్గాలు అనేకం ఉన్నాయి.

ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ వ్యవసాయ భద్రత ఒప్పందం" అనే అంశంపై ఒక అంగీకారానికి రావాలి. ఈ ఒప్పందం ద్వారా అన్ని దేశాలు బయోటెరరిజం, పంటలపై ఉద్దేశపూర్వక దాడులు, జీవసాంకేతిక ఆయుధాల తయారీపై నియంత్రణలకు కట్టుబడి పనిచేయాలి. ఇది ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని పరిరక్షించే గ్లోబల్ చట్టంగా మారాలి. ఈ ఒప్పందంలో భాగంగా అన్ని దేశాలు వ్యవసాయ పరిశోధనలు పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉంటుంది. జెనెటిక్ ఇంజనీరింగ్, జీవ వైరుధ్యాల తయారీ వంటి రంగాల్లో నిర్దిష్ట నియంత్రణలు ఉండాలి.

ఇంకొక ముఖ్యమైన అంశం బయోఇంటెలిజెన్స్. అనగా ప్రతి దేశానికి తాము సాగుచేసే పంటలపై, వాటి వ్యాధులపై, వాటి జీవ స్వరూపాలపై పూర్తి సమాచారాన్ని గోప్యంగా భద్రపరచాల్సిన బాధ్యత ఉంటుంది. ఒక దేశ వ్యవసాయ సమాచారాన్ని హ్యాకింగ్ ద్వారా చోరీ చేయడం, లేదా అంతర్జాతీయ సంస్థల పేరిట సమాచారాన్ని సేకరించడం వంటి చర్యల నుంచి జాగ్రత్తగా ఉండాలి. ప్రతి దేశం తన వ్యవసాయ సమాచారాన్ని సైబర్ సెక్యూరిటీ వ్యవస్థల ద్వారా భద్రపరచాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు ఒకే మార్గదర్శకానికి లోబడి పనిచేయాల్సిన అవసరం ఉంది.

దీనితో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో ఒక ప్రత్యేక అగ్రో టెరరిజం నిరోధ కేంద్రం ఏర్పాటు చేయాలి. ఇది అంతర్జాతీయ స్థాయిలో పంటలపై హఠాత్తుగా ఏర్పడే కొత్త వైరస్లు, ఫంగస్లు, లేదా జీవపరిణామాలను ట్రాక్ చేసి, వాటి మూలాలను గుర్తించి చర్యలు తీసుకునేలా పనిచేయాలి. ఇవే కాకుండా, ప్రపంచ దేశాల మధ్య పంటలపై బయోలాజికల్ నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి. ఈ చర్యల ద్వారా చైనా వంటి దేశాలు ప్రపంచాధిపత్యం కోసం చేసే ఈ కొత్త రకం ఉగ్రవాదం నుండి ప్రపంచం బయటపడవచ్చు.



# నిత్య యవ్వనానికి కొత్త వేదం

■ టెలోమియర్, స్టెమ్ సెల్, హార్మోన్ థెరపీల ద్వారా శరీర కణజాల పునరుత్పత్తి సాధ్యం ■ శరీరయాంటీ ఆక్సిడెంట్లు, సహజ ఆహారం వృద్ధాప్య లక్షణాలను తగ్గించగలవు ■ వ్యాయామం, నిద్ర, ధ్యానం వలన శరీర మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది ■ స్మార్ట్ టెక్నాలజీ, డిఎన్ఏ ఎడిటింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతోంది ■ యవ్వన పరిరక్షణ లక్ష్యం ఆరోగ్యవంతమైన, శాంతియుత జీవితం వైపు నడిపిస్తుంది

తేజస్వి
హైదరాబాద్

యవ్వనాన్ని నిలుపుకోవాలన్న ఆకాంక్ష మానవజాతికి సహజమే. ఏ వయసులోనైనా శరీరాన్ని శక్తివంతంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంచుకోవాలన్న తపన ప్రతి మనిషిలో ఉంటుంది. కాలంతోపాటు వృద్ధాప్య లక్షణాలు సహజంగా రావడం సహజమే అయినప్పటికీ, వాటిని ఆలస్యంగా రానివ్వడం, నియంత్రణలో ఉంచడం, లేదా కొంతవరకు తిరుగుతెప్పించడం కూడా ఇప్పుడు సాధ్యమవుతోంది. దీనికి జీవనశైలి మార్పులు, ఆహార నియమాలు, వ్యాయామం, మానసిక ప్రశాంతత, ఆధునిక సాంకేతికతలు, ఔషధ పద్ధతులు, మరియు హార్మోన్ల పరిశోధనలన్నీ సహకరిస్తున్నాయి. మానవ శరీరంలో ఉన్న ప్రతి కణం ఒక నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే విభజించగలదు. ఈ విభజన సామర్థ్యం తగ్గిపోవడమే వృద్ధాప్యం యొక్క మూల కారణం. ఈ పరిస్థితిని హైఫ్లిక్ లిమిట్ అని శాస్త్రవేత్తలు గుర్తించారు. అంతేకాదు, డిఎన్ఏ చివరల భాగాల్లో ఉండే టెలోమియర్లు ప్రతి కణ విభజనతో తగ్గిపోతూ చివరకు పూర్తిగా తొలగిపోతాయి. ఈ టెలోమియర్ చిన్నదవడం వల్ల కణాలు మరింత విభజించలేని దశకు చేరతాయి. అప్పుడు శరీర భాగాలు వాడిపోతాయి, జీవకణాలు శక్తి కోల్పోతాయి. టెలోమియర్ పొడవును పెంచడం ద్వారా వృద్ధాప్యాన్ని ఆలస్యంగా తేవచ్చు అనే అభిప్రాయంతో ప్రస్తుతం శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయి.

వృద్ధాప్యం శారీరక లక్షణాల్లో ముఖ్యంగా చర్మం మీద ముడతలు పడటం, కండరాలు నిస్సత్తువగా మారటం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, దృష్టి బలహీనత, జీర్ణ సమస్యలు, మానసిక అలసట మొదలైనవన్నీ కనిపిస్తాయి. ఇది కేవలం వయస్సు పెరిగిన వారి సమస్య మాత్రమే కాకుండా, జీవిత విధానం దుష్పరిణామంగా యువతలోనూ త్వరగా కనిపించడానికి కారణమవుతోంది. ఈ లక్షణాలను నివారించేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలి అనుసరించాలి. మన ఆహారం ప్రతి కణానికి ప్రాణవాయువు లాంటిది. కాబట్టి ఆహారంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, విటమిన్ ఈ, ఓమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైటోన్యూట్రియెంట్లు ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకోవాలి. ప్రకృతిసిద్ధమైన పదార్థాలు, తాజా కూరగాయలు, పండ్లు, పచ్చి ఆకుకూరలు, ఎండు పళ్ళు తీసుకోవడం వలన శరీరంలో ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తి తగ్గి వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. షుగర్, రిఫైన్ చేసిన ఆహార పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోకూడదు.

వ్యాయామం కూడా శరీరాన్ని యువంగా ఉంచే అస్త్రం. ప్రతి రోజూ కనీసం అరగంట సమయం శారీరక శ్రమకు కేటాయించాలి. నడక, ఈజీ యోగా, ప్రాణాయామం, స్వల్ప బరువులతో చేసే వ్యాయామాలు శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అంతేగాక హార్మోన్ల సమతుల్యతకు, శరీర కణజాల పునరుత్పత్తికి సహాయపడతాయి. నిద్ర కూడా అంతే కీలకం. ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. ఈ సమయంలో శరీరం మరమ్మతులు చేసుకుంటుంది. శరీర హార్మోన్ల ఉత్పత్తి, మెదడు విశ్రాంతి, కణజాల పునరుత్పత్తి నిద్ర ద్వారా జరుగుతాయి.

సానుకూల ఆలోచనలు, మానసిక ప్రశాంతత వృద్ధాప్యాన్ని చాలా వరకు నిరోధించగలవు. మన ఆలోచనలు, మన అభిప్రాయాలు కూడా మన శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. నిరాశ, నిగ్రహం లేకపోవడం, ఒత్తిడిలో ఉండటం వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుంది. కానీ ధ్యానం, పాజిటివ్ భావనలు, ఇతరులతో మానవ సంబంధాలు, సేవా కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా మనసు ఉల్లాసంగా ఉండి శరీరానికి శక్తిని అందిస్తుంది. శాస్త్రవేత్తలు కూడా ధ్యానం మెదడు కణాల సంరక్షణకు, మానసిక స్థైర్యానికి ఎంతో దోహదపడుతుందని చెబుతున్నారు.

ఇప్పటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా వృద్ధాప్యానికి ప్రత్యామ్నాయ మార్గాలను అందిస్తోంది. స్టెమ్ సెల్ థెరపీ ద్వారా శరీరంలోని వాడిపోయిన కణాలను కొత్తగా పునరుద్ధరించడం, శరీర కణజాల పునరుత్పత్తి చేయడం జరుగుతోంది. ఈ థెరపీ ముసలితనంతో వచ్చే రుగ్మతలను తగ్గించడంలో కీలకంగా పనిచేస్తోంది. అలాగే హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ అనే విధానం ద్వారా వృద్ధాప్యంలో తగ్గిపోయే ఎస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను సమానంగా శరీరానికి అందిస్తూ శక్తిని నిలుపుతున్నారు. దీనివల్ల ఎముకల బలహీనత, మానసిక ఉత్సాహం కోల్పోవడం వంటి సమస్యలు తగ్గుతాయి.

ఇంతటి సాంకేతిక పరిజ్ఞానం ఉండగా కూడా మనము మానవ సంబంధాలను, ప్రకృతి సమతుల్యతను, శాంతియుత జీవనశైలిని విస్మరించకూడదు. ప్రకృతి ఆధారిత పద్ధతులు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేదం ప్రకారం వాత, పిత్త, కఫ సమతుల్యతను బట్టి వృద్ధాప్య లక్షణాలను నివారించవచ్చు. పునర్నవ, అశ్వగంధ, బ్రాహ్మి వంటి ఔషధ మూలికలు శరీరానికి కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తాయి. తులసి, నిమ్మ, మెంతి వంటి సాధారణ పదార్థాల వాడకము ద్వారా కణజాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిత్యం గోమూత్రార్థమైన పంచగవ్య తైలాలను వాడటం, శరీరాన్ని అభ్యంగనం చేయడం ద్వారా చర్మానికి మృదుత్వం కలుగుతుంది.

ఈ రకంగా, వృద్ధాప్యాన్ని మానవుడు పూర్తిగా నివారించలేకపోయినా, దానిని ఆలస్యం చేయడం ద్వారా జీవిత నాణ్యతను మెరుగుపరచడం పూర్తిగా సాధ్యమే. దీని కోసం జీవనశైలి, ఆహారం, ఆలోచనలు, సాంకేతికత, మరియు ప్రాచీన ఔషధ విద్యలన్నిటినీ సమన్వయంతో ఉపయోగించాలి. ఇది కేవలం ఒక దశగా కాక, ఒక జీవితపద్ధతిగా అవతరించాలి. ఈ ప్రయాణం మానవుని మరింత ఆరోగ్యవంతమైన, జ్ఞానవంతమైన, దైవసన్నిధానంతో కూడిన జీవితం వైపు తీసుకుపోతుంది.

ప్రపంచవ్యాప్తంగా యవ్వనాన్ని నిలుపుకోవడానికి ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల పట్ల ప్రజల ఆసక్తి గత దశాబ్దంలో గణనీయంగా పెరిగింది. ఈ రంగంలో అమెరికా, జపాన్, జర్మనీ, ఇస్రాయేల్, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాలు ముందున్నాయి. స్టెమ్ సెల్ థెరపీ అనే పరిజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యవ్వన పరిరక్షణ పద్ధతుల్లో ఒకటి. శరీరంలో వాడిపోయిన కణాలను, ముఖ్యంగా చర్మ కణాలు, నర కణాలు, కండరాల కణాలను తిరిగి ఉత్పత్తి చేసే లక్ష్యంతో స్టెమ్ సెల్లను ఉపయోగిస్తున్నారు. ఇవి జన్యుపరంగా తటస్థంగా ఉండి, శరీరంలోని ఏ భాగంగా మారగలవు. ప్రస్తుతానికి, శరీరంలో వృద్ధాప్య లక్షణాలు కనబడే చోట్ల స్టెమ్ సెల్ లను ప్రవేశపెట్టి అక్కడి కణజాలాన్ని తిరిగి ఉత్పత్తి చేయడం ద్వారా చర్మం పునరుత్పత్తి అవుతోంది. ఇది చర్మానికి నూతన కాంతిని ఇచ్చే ప్రక్రియగా విస్తృతంగా ఉపయోగంలో ఉంది.

ఇంకొక ముఖ్యమైన సాంకేతికత హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ. వృద్ధాప్యంలో శరీరంలో కొంత కొంతగా తగ్గిపోతున్న ముఖ్యమైన హార్మోన్లను, ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని తిరిగి స్థాపించడమే ఈ చికిత్స లక్ష్యం. పురుషులలో టెస్టోస్టెరాన్, మహిళలలో ఎస్ట్రోజెన్ వంటి హార్మోన్లు పెరుగుతున్న వయస్సుతోపాటు తగ్గిపోతాయి. దీనివల్ల శక్తి లోపం, కండరాల బలహీనత, మానసిక డౌన్ఫాల్, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. ఈ హార్మోన్లను బయటి నుంచి నియంత్రిత పరిమాణంలో శరీరంలో ప్రవేశపెట్టడం ద్వారా జీవిత నాణ్యతను మెరుగుపరచగలుగుతున్నారు. అయితే ఇది వైద్య పర్యవేక్షణలో మాత్రమే జరిగే చికిత్స.

ఇంకా, టెలోమియర్ థెరపీ అనే సరికొత్త రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. డిఎన్ఏ చివరల భాగాల్లో ఉండే టెలోమియర్లు ప్రతి కణ విభజనలో తగ్గుతూ చివరకు కణం మరణానికి దారితీయవచ్చు. ఇవి పొడవుగా ఉంటే, కణం మరిన్ని పునరుత్పత్తులు జరుపగలదు. టెలోమియర్ల పొడవు తగ్గడం వృద్ధాప్యానికి సంకేతం. ఇప్పుడు, టెలోమెరేజ్ అనే ఎంజైమ్ను చురుకుగా చేసేందుకు ఔషధాలు, జీవసంబంధిత సుగుణాలను గల పదార్థాలు, లేదా జన్యుపరమైన మార్పులు పరిశోధనల్లో ఉన్నాయి. కొన్ని ప్రయోగాల్లో ఈ టెలోమెరేజ్ ని ప్రేరేపించి, వృద్ధ కణాలను తిరిగి యువ కణాల్లా మార్చే పరిణామాలు కనబడినట్టు నివేదికలు చెబుతున్నాయి.

స్మార్ట్ టెక్నాలజీలు కూడా యవ్వన పరిరక్షణలో భాగంగా మారాయి. ఫిట్నెస్ ట్రాకర్లు, నిద్ర విశ్లేషక పరికరాలు, ఆహారపు అలవాట్లను పర్యవేక్షించే యాప్లు,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే కొన్ని వైద్య యంత్రాలు వ్యక్తిగత జన్యుపరమైన డేటాను విశ్లేషించి, ఆయా వ్యక్తికి సరిపోయే ఆహారం, వ్యాయామం, ఆరోగ్య పద్ధతులను సూచిస్తున్నాయి.

ఇక డీఎన్ఏ ఎడిటింగ్ అంటే జీన్ ఎడిటింగ్ సాంకేతికత ద్వారా జన్యు తత్వంలో మార్పులు చేసి వృద్ధాప్యాన్ని నివారించేందుకు కూడా ప్రయోగాలు జరుగుతున్నాయి. ఇది అత్యంత సంచలనాత్మకంగా పరిశోధనల దశలో ఉంది. ఈ టెక్నాలజీ ద్వారా వృద్ధాప్యానికి కారణమయ్యే జన్యువులను సరిచేసే అవకాశాన్ని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ఇవే కాదు, సింథటిక్ బయాలజీ ద్వారా అతి సూక్ష్మ కృత్రిమ జీవ కణాలను తయారు చేసి శరీరంలోకి ప్రవేశపెట్టి, జీవకణాల మరమ్మతు పనులు చేయించే విధానాలు కూడా ప్రయోగాత్మకంగా సాగుతున్నాయి. ఇంకా, ప్లాస్మా ఎక్స్చేంజ్ టెక్నాలజీ అనే కొత్త పద్ధతి కూడా అభివృద్ధిలో ఉంది. ఇందులో యువకుల రక్త ప్లాస్మాను వృద్ధుల శరీరంలోకి ప్రవేశపెట్టి శరీర శక్తిని తిరిగి ఉత్తేజితం చేయడం లక్ష్యంగా ఉంటుంది. ఇది ఇప్పటి వరకు మానవులపై విస్తృతంగా ఉపయోగించకపోయినా, జంతువులపై జరిగే ప్రయోగాల్లో ఆశాజనకమైన ఫలితాలు కనిపిస్తున్నాయి.

ఈ విధంగా చూస్తే, ప్రపంచం మొత్తం యవ్వన పరిరక్షణపై శక్తివంతంగా పరిశోధనలు చేస్తోంది. ఇది కేవలం చర్మాన్ని అందంగా ఉంచాలన్న ఆలోచన కాదని, దీని వెనుక శాస్త్రీయమైన, జీవితాంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలు ఉన్నాయని స్పష్టమవుతుంది. ఈ రంగంలోని శాస్త్రవేత్తలు, బయోటెక్నాలజీ నిపుణులు, వైద్యులు, ధ్యాన శాస్త్రవేత్తలు కలిసి పనిచేస్తున్నారు.

మొత్తం మీద చెప్పాలంటే యవ్వనాన్ని నిలుపుకోవడం అంటే కేవలం బాహ్య రూపాన్ని కాపాడటమేగాక, అంతర్ముఖంగా శక్తిని, స్పష్టతను, శాంతిని కలిగి ఉండటమే. దీనికి శాస్త్ర విజ్ఞానం, సాంకేతికత, జీవన పద్ధతులు, ఆధ్యాత్మిక చింతన అన్నీ సమపాళ్లలో అవసరం. ఈ ప్రయాణంలో వ్యక్తిగతంగా శ్రమించే సంకల్పం, శరీరాన్ని ప్రేమించగల సాంస్కృతిక దృక్పథం, సమాజం నుంచి మద్దతు,అన్ని ముఖ్య పాత్రను పోషిస్తాయి. మానవుడు వృద్ధాప్యాన్ని ఓ శాపంగా కాక, ఓ మార్గదర్శక శక్తిగా మార్చుకోవాలంటే, ఈ యవ్వన పరిరక్షణ సిద్ధాంతాన్ని ఒక విధంగా జీవన తత్వంగా మార్చుకోవాలి.

# జాతీయ, అంతర్జాతీయ వత్తిళ్లు - మోదీ ఇమేజ్ పై ప్రభావం



■ ప్రచార వ్యూహాలతో నిర్మితమైన మోదీ ఇమేజ్ ■ విపక్షాల విమర్శలు - లోపాలను హైలైట్ చేస్తున్నాయి ■ ఆమీడియా మరియు అంతర్జాతీయ విమర్శల ప్రభావం ■ ఆర్థిక మరియు వ్యూహాత్మక ఫలితాలు ■ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వాస్తవాలను బయటపెట్టడం

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా భారత రాజకీయాల్లో ఒక ప్రధాన శక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం, ఆర్థిక సంస్కరణలు, అంతర్జాతీయ సంబంధాలు, అలాగే "విశ్వగురు ఇమేజ్" ను నిర్మించేందుకు చేసిన ప్రయత్నాలు దేశంలోనూ, విదేశాల్లోనూ చర్చనీయాంశాలుగా మారాయి. అయితే, ఇటీవలి కాలంలో విపక్షాలు, దేశీయ, విదేశీ మీడియా, అంతర్జాతీయ ఒత్తిళ్లు, అలాగే కొన్ని సంఘటనల వల్ల మోదీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం కొంతమందిలో, ముఖ్యంగా బీజేపీ అనుకూల వర్గాల్లో, ఏర్పడుతోంది. ఈ వ్యాసం మోదీ ఇమేజ్పై పడిన ప్రభావాన్ని, దానికి కారణాలను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)(దీనిపై గ్రోక్ 3 )లాంటి సాంకేతిక సాధనాల పాత్రను గురించి లోతుగా పరిశీలన చేద్దాం.

**మోదీ ఇమేజ్ నిర్మాణం: ఒక బలమైన ప్రచార వ్యూహం:**

నరేంద్ర మోదీ 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, ఆయన ఇమేజ్ నిర్మాణంలో బీజేపీ, అలాగే ఆయన అనుకూల మీడియా(గోదీ మీడియా ) విశేషమైన పాత్ర పోషించాయి. జీఎస్టీ, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి ఆర్థిక సంస్కరణలు, స్వచ్ఛ భారత్ వంటి సామాజిక కార్యక్రమాలు, అంతర్జాతీయ వేదికలపై ఆయన చురుకైన పాత్ర ద్వారా మోదీని ఒక బలమైన నాయకుడిగా, భారతదేశాన్ని సమున్నత ఆర్థిక శక్తిగా మోదీ ని "విశ్వగురు"గా ప్రొజెక్షన్ చేసే ప్రయత్నం పెద్ద ఎత్తున చేశారు. చాలా వరకు ఈ విషయంలో ఘన విజయం సాధించారు. "జైశ్రీరామ్" నామస్మరణ గ్రామీణ ప్రాంతాల లోతుల వరకు తీసుకెళ్ళగలిగారు. "హిందుత్వ" నినాదాల ఎజెండా తో ఈ మహత్కార్యం సాఫీగా జరిగింది. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, హోర్డింగులు, లక్షలాది ఫోటోలు, వేలకొద్దీ వీడియోల ద్వారా ఈ "ఇమేజ్" నిర్మాణం మరింత బలపడింది. విదేశీ పర్యటనల సందర్భంగా అనేక దేశాలు మోదీకి అవార్డులు, గౌరవ బిరుదులు ఇవ్వడం కూడా ఈ ఇమేజ్కు మెరుగులు దిద్దింది.

విమర్శలు ఇమేజ్పై ప్రభావం:

అయితే, ఈ బలమైన ఇమేజ్పై ఇటీవలి కాలంలో పలు సవాళ్లు ఎదురయ్యాయి. విపక్షాలు, దేశీయ మరియు విదేశీ మీడియా, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇచ్చిన రిపోర్టులు, మరియు కొన్ని రాజకీయ సంఘటనలు మోదీ ఇమేజ్ను దెబ్బతీసినట్లు కొందరు భావిస్తున్నారు. ఈ విమర్శలను కొన్ని ముఖ్యమైన అంశాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

**1.విపక్షాల విమర్శలు:**

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ , సుబ్రహ్మణ్య స్వామి, స్టాలిన్, కేజ్రీవాల్,మమతా బెనర్జీ, రేవంత్ రెడ్డి,గతంలో చంద్రబాబు, కేసీఆర్ వంటి నాయకులు , కొందరు పార్లమెంటులో ఎంపీలు మహువా మొయిత్ర, విపక్ష నేతలు మోదీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఉదాహరణకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు మోదీ తలవంచారని, భారత్-పాకిస్తాన్ సంఘర్షణలో మోదీ జోక్యంతో యుద్ధం మధ్యలోనే ఆగిపోయిందని "నరేందర్-సరెండర్" మొదలైన క్యాచీ, క్యాప్షన్లతో అనేక ఆరోపణలు వచ్చాయి. ఇటువంటి విమర్శలు మోదీ బలమైన నాయకుడనే ఇమేజ్ను తీవ్రంగా బలహీనపరిచాయని విపక్షాలతో పాటు బీజేపీ , ఆరెస్సెస్ వంటివి కూడా అంతర్గతంగా భావిస్తున్నాయి.అయితే అవి స్వపక్షం కనుక బహిరంగంగా వెల్లడించ లేదు, ఆర్గనైజర్ పత్రిక లో లోగొంతుకతో విమర్శలు,విసుర్లు, రిపబ్లిక్ టీవీ వ్యాఖ్యాత అర్నబ్ గోస్వామి మొదలైన వారు యుద్ధ ప్రారంభంలో రెచ్చిపోయి టివిలో అసత్య వార్తలతో యుద్ధాలు చేశారు.మోదీ జోక్యంతో యుద్ధ విరమణ జరగటం జీర్ణించుకోలేక తమ రౌద్రాన్ని బలవంతంగా దిగమింగారు.మరి కొందరు. తమ అసహనాన్ని వెల్లడించారు.కాల క్రమంలో పాత బాటలో అసంతృప్తిగా సర్దుబాటుతో సాగుతున్నారు.

**2. మీడియా పాత్ర:**

దేశీయంగా, కొన్ని మీడియా సంస్థలు మోదీ విధానాలను, ముఖ్యంగా సామాజిక సమస్యలు, మతపరమైన ఉద్రిక్తతలు, మరియు ఆర్థిక సంక్షోభాలపై విమర్శలు చేశాయి. అంతర్జాతీయ మీడియా కూడా 2002 గుజరాత్ అల్లర్లు, మత సామరస్యం, మరియు మానవ హక్కుల సమస్యలపై గణాంకాలతో, వివిధ అంతర్జాతీయ సంస్థల పరిశోధనా రిపోర్టుల ఆధారంగా మోదీపై విమర్శలు చేశాయి. ఈ విమర్శలు మోదీ ఇమేజ్ను అంతర్జాతీయంగా కొంత మేరకు దెబ్బతీసినట్లు కొందరు భావిస్తున్నారు.

**3. అంతర్జాతీయ ఒత్తిళ్లు :**

భారత్-పాకిస్తాన్ సంబంధాలు, ముఖ్యంగా పహల్గాం ఘటన వంటి సంఘటనల్లో మిత్ర దేశాల మద్దతు కూడగట్టడంలో మోదీ విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, విదేశీ ప్రభుత్వాల నుండి వచ్చే ఒత్తిళ్లు కూడా మోదీ ఇమేజ్పై ప్రభావం చూపాయని కొందరు వాదిస్తున్నారు.

**4. ఆర్థిక సవాళ్లు:**

ఆర్థిక సంస్కరణలు ఒకవైపు ప్రశంసలు అందుకున్నప్పటికీ, రూపాయి విలువ తగ్గడం, పెరుగుతున్న కాలుష్యం, నిరుద్యోగం, మరియు మౌలిక సదుపాయాల నాణ్యతపై విమర్శలు కూడా మోదీ ఇమేజ్ను దెబ్బతీశాయని కొంతమంది భావిస్తున్నారు.

**ఆర్టి ఫీషియల్ ఇంటిలి గ్రోక్ 3 పాత్ర**

ఇటీవలి కాలంలో, గ్రోక్ 3 వంటి కృత్రిమ మేధస్సు సాధనాలు ప్రజలు, మేధావులు, మరియు విపక్షాలు అడిగిన ప్రశ్నలకు నిజాయితీగల, ఆధారాలతో కూడిన సమాధానాలు ఇవ్వడం ద్వారా మోదీ ఇమేజ్పై మరింత ప్రభావం చూపినట్లు కొందరు భావిస్తున్నారు. గ్రోక్ 3,ఆధారంగా సమాచారాన్ని విశ్లేషించి, నిష్పక్షపాతంగా సమాధానాలు ఇవ్వడం ద్వారా, మోదీ ప్రభుత్వం యొక్క విజయాలు మరియు వైఫల్యాలను సమతుల్యంగా చూపించింది. ఉదాహరణకు, ఆర్థిక సంస్కరణల విజయాలను ప్రశంసిస్తూనే, సామాజిక ఉద్రిక్తతలు, మతపరమైన సమస్యలపై విమర్శలను కూడా హైలైట్ చేసింది. ఇటువంటి నిష్పక్షపాత విశ్లేషణలు మోదీ ఇమేజ్ను కృత్రిమంగా పెంచే ప్రచారాన్ని సవాలు చేసినట్లు కొందరు భావిస్తున్నారు.

**బీజేపీ వర్గాల్లో అసంతృప్తి:**

మోదీ అనుకూల వర్గాలు, ముఖ్యంగా బీజేపీ సానుభూతిపరులు, ఈ విమర్శలు అలాగే అంతర్జాతీయ ఒత్తిళ్ల వల్ల ఆయన ఇమేజ్ దెబ్బతిన్నదని భావిస్తున్నారు. విశ్వగురు ఇమేజ్ను నిర్మించేందుకు ఖర్చు చేసిన భారీ మొత్తాలు, ప్రచార వ్యూహాలు, అంతర్జాతీయ అవార్డులు కూడా ఈ విమర్శల ముందు తమ ప్రభావాన్ని కోల్పోతున్నాయనే అభిప్రాయం ఉంది. అలాగే, ట్రంప్ వంటి నాయకులతో సంబంధాలు, భారత్-పాకిస్తాన్ సంఘర్షణలో జోక్యం వంటి సంఘటనలు ఈ ఇమేజ్ను మరింత బలహీనపరిచాయని వారు భావిస్తున్నారు.

జి-7 సమ్మిట్ లో పాల్గొనటానికి కనీసం మోదీ కి ఆహ్వానం కూడా రాలేదు.: అనేక చిన్న దేశాధి నేతలకు జీ-7దేశాల సమ్మిట్ కు ఆహ్వానం అందింది. కానీ, మొదటి సారి మోదీ కి ఇప్పటివరకు ఆహ్వానం అందలేదు. ఇది ఒక రకమైన అవమానంగా భావించాల్సి ఉంటుంది.మోదీకి వ్యక్తిగత అవమానంతో పాటు భారత దేశానికి కూడా అవమానకరంగా భావించాలి.

చివరిగా నరేంద్ర మోదీ ఇమేజ్ నిర్మాణం ఒక బలమైన ప్రచార వ్యూహం ద్వారా గత 11 సంవత్సరాలుగా బలపడినప్పటికీ, విపక్షాలు, మీడియా, అంతర్జాతీయ ఒత్తిళ్లు, మరియు గ్రోక్ 3 వంటి సాంకేతిక సాధనాల నిష్పక్షపాత విశ్లేషణలు ఈ ఇమేజ్పై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణలు, అంతర్జాతీయ సంబంధాలు ఆయనకు ప్రశంసలు తెచ్చినప్పటికీ, సామాజిక ఉద్రిక్తతలు, ఆర్థిక సవాళ్లు, మరియు విదేశీ విమర్శలు ఆయన ఇమేజ్ను దెబ్బతీసినట్లు కనిపిస్తోంది. ఈ సందర్భంలో, మోదీ ప్రభుత్వం ఈ విమర్శలను ఎదుర్కొని, ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడం ఒక సవాలుగా మారింది. భవిష్యత్తులో, ఈ సవాళ్లను అధిగమించడానికి మోదీ ఎలాంటి వ్యూహాలు అవలంబిస్తారనేది ఆసక్తికరంగా ఉంటుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## రుణాలపై అవగాహన కు జట్టు కట్టిన ట్రాన్స్ యూనియన్ సిబిల్ మరియు సా-ధన్

ముంబై: దేశీయంగా ఇన్ఫర్మేషన్, ఇన్సైట్స్ అగ్రగామి ట్రాన్స్ యూనియన్ సిబిల్ మరియు సూక్ష్మ రుణ సంస్థల (ఎంఎఫ్ఐ) స్వీయ నియంత్రణ సంస్థ (ఎస్ఆర్వో) అయిన సా-ధన్ కలిసి రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆవిష్కరించాయి. రుణాలకు సంబంధించిన అక్షరాస్యతను, ఎంఎఫ్ఐ వ్యవస్థలో మెరుగైన రుణ విధానాలను పెంపొందించే విధంగా తీర్చిదిద్దిన ఈ కార్యక్రమం భారతదేశవ్యాప్తంగా రుణదాతలు మరియు సూక్ష్మ రుణ గ్రహీతలకు సహాయకరంగా ఉంటుంది. రుణాల మదింపు మరియు పర్యవేక్షణ సామర్థ్యాలను ఎంఎఫ్ఐల్లో పెంపొందించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. అలాగే, అంతిమంగా ఆర్థిక సమ్మిళితత్వం మరియు బాధ్యతాయుతమైన విధంగా రుణాలు ఇచ్చేందుకు తోడ్పడే డేటా ఆధారిత విశ్లేషణలు, సాధనాలు, శిక్షణతో ఎంఎఫ్ఐలకు సాధికారత కల్పించేందుకు తోడ్పడుతుంది. ఢిల్లీ ప్రధాన కార్యాలయంగా కార్యకలాపాలు సాగించే సా-ధన్ సంస్థలో 230కి పైగా సంస్థలకు సభ్యత్వం ఉంది. వీటిలో మైక్రోఫైనాన్స్ సంస్థలు, ఎన్బీఎఫ్సీలు మరియు బ్యాంకులు కూడా ఉన్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా ట్రాన్స్యూనియన్ సిబిల్ మరియు సా-ధన్ కలిసి సంయుక్త రీజనల్ వర్క్షాప్లు, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు నిర్వహిస్తాయి. అండర్రైటింగ్లో క్రెడిట్ స్కోర్ పాత్ర, డేటాను ఉపయోగించుకోవడం, బలమైన రుణ వ్యవస్థను నిర్మించుకోవడంపై అవగాహన పెంచుకోవడంలో ఎంఎఫ్ఐలు మరియు వాటి బృందాలకు సహాయం చేసే విధంగా శిక్షణా మాడ్యూల్స్ను రూపొందిస్తాయి.



"రుణ అక్షరాస్యత అనేది కేవలం అప్పు తీసుకోవడానికే పరిమితం కాదు. నేటి ఆర్థిక ప్రపంచంలో విశ్వసనీయతను, నమ్మకాన్ని పెంపొందించుకోవడానికి కూడా కీలకం. డిసెంబర్ 2024 నాటికి 13 కోట్ల మంది తమ సిబిల్ రిపోర్ట్ మరియు స్కోర్ చూసుకున్నారు. ఇప్పుడు ప్రజల్లో క్రెడిట్ గురించి అవగాహన పెరుగుతోంది. ఈ భాగస్వామ్యం ద్వారా మేము మైక్రోఫైనాన్స్ సంస్థలు మరియు వాటి కస్టమర్లకు క్రెడిట్పై అవగాహన కలిగించి, ఆయా వర్గాలు తమ ఆర్థిక భవిష్యత్తును మెరుగుపర్చుకోవడంలో తోడ్పడాలనుకుంటున్నాం" అని ట్రాన్స్యూనియన్ సిబిల్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈ . భవేష్ జైన్ చెప్పారు.

## 'మోతీలాల్ ఓస్వాల్ బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్' ప్రారంభం



ముంబై : మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ ( తన సరికొత్త ఫండ్ ఆఫర్ 'మోతీలాల్ ఓస్వాల్ బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్'ను ప్రారంభించింది. బిఎస్ ఏ 1000 టోటల్ రిటర్న్ ఇండెక్స్ను ట్రాక్ చేసే ఒక ఓపెన్-ఎండెడ్ ఫండ్, బిఎస్ ఏ 1000 టోటల్ రిటర్న్ ఇండెక్స్ను ట్రాక్ చేసే భారతదేశపు మొదటి ఇండెక్స్ ఫండ్, టాప్ 1000 లిస్టెడ్ కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తుంది - ఒకే సూచికలో విస్తృత మార్కెట్ ప్రాతినిధ్యాన్ని అందిస్తుంది. మోతీలాల్ ఓస్వాల్ బిఎస్ ఏ 1000 ఇండెక్స్ ఫండ్ బిఎస్ ఏ 1000 టోటల్ రిటర్న్ ఇండెక్స్ను ట్రాక్ చేయడం ద్వారా భారతదేశ ఈక్విటీ మార్కెట్లకు విస్తృత-ఆధారిత ఎక్స్పోజర్ను అందిస్తుంది, ఇది దేశంలోని లిస్టెడ్ మార్కెట్ క్యాపిటలైజేషన్లో సుమారు 94% కవర్ చేస్తుంది. ఈ సూచీలో పెద్ద, మధ్య, చిన్న, మైక్రో క్యాప్ విభాగాలకు చెందిన కంపెనీలు ఉన్నాయి, ఇవి వివిధ రంగాలు మరియు పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తాయి (సాంప్రదాయ పరిశ్రమల నుండి అత్యాధునిక సాంకేతికత వరకు).

ఇది 22 రంగాలలో స్థిరపడిన మార్కెట్ లీడర్లు మరియు వర్ధమాన కంపెనీల మిశ్రమాన్ని అందిస్తుంది, టాప్ -10 స్టాక్ బరువు ది33% వద్ద పరిమితం చేయబడింది, తద్వారా ఏకాగ్రత ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. గత ఐదేళ్లలో మార్కెట్ క్యాపిటలైజేషన్, లిక్విడిటీ వరుసగా 5ఐ, 14ఐ పెరిగిన మైక్రో క్యాప్ కంపెనీలు కూడా ఈ సూచీలో ఉన్నాయి. అన్నీ పాక్షిక-వార్షిక రీబ్యాలెన్సింగ్ తో నిష్క్రియాత్మక, ఫ్రీ-ఫ్లోట్ వెయిటెడ్ నిర్మాణంలో ఉన్నాయి.

## 5 మిలియన్ల యూనిటు ప్రారంభిస్తున్న యమహా



చెన్నై : ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ తన చెన్నై ఫ్యాక్టరీలో 10 సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసుకోవడంతో దాని తయారీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని జరుపుకోవడం పట్ల గర్వంగా ఉంది. దేశీయ మరియు ప్రపంచ మార్కెట్లకు కీలకమైన ఉత్పత్తి స్థావరంగా తన పాత్రను బలోపేతం చేసుకుంటూ, కంపెనీ ఈ అత్యాధునిక సౌకర్యం నుండి తన 5 మిలియన్ల ద్విచక్ర వాహనాన్ని విడుదల చేయడాన్ని కూడా జరుపుకుంది - ఇది మైలురాయిని గుర్తించిన ఏరోక్స్ 155 వెర్షన్ ఎస్.

గత దశాబ్దంలో, చెన్నై ప్లాంట్ భారతీయ కస్టమర్లకు మరియు ఎగుమతి మార్కెట్లకు సేవలందించడానికి యమహా యొక్క ప్రపంచ కార్యకలాపాలకు మూలస్తంభంగా మారింది. ఇది ప్రస్తుతం యమహా హైబ్రిడ్ స్కూటర్ శ్రేణిని తయారు చేస్తుంది, ఫ్యాక్టరీ మొత్తం ఉత్పత్తిలో 30% కంటే ఎక్కువ ఎగుమతి చేయబడుతుంది, ఇది దాని తయారీ బలం మరియు ప్రపంచ ఔచిత్యాన్ని ప్రతిబింబిస్తుంది. యమహా మోటార్ ఇండియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ఇటారు ఒటాని మాట్లాడుతూ, "చెన్నై ఫ్యాక్టరీ యమహా ప్రపంచ తయారీ నెట్వర్క్లో వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇది నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, సమకాలీకరించబడిన కార్యకలాపాలు మరియు ప్రపంచ నాణ్యతా ప్రమాణాలకు బలమైన నిబద్ధతతో నడిచే వ్యక్తులు, ప్రక్రియలు మరియు ఉత్పత్తులపై మా అచంచలమైన దృష్టిని ప్రదర్శిస్తుంది. 5 మిలియన్ల ద్విచక్ర వాహనం విడుదలను మేము జరుపుకుంటున్న సందర్భంగా, ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసిన మా అంకితభావంతో కూడిన ఉద్యోగులు, విక్రేత భాగస్వాములు మరియు ఉద్వేగభరితమైన కస్టమర్లకు నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేము ముందుకు సాగుతూనే ఉంటాము మరియు చెన్నై ఫ్యాక్టరీ భారతీయ మరియు విదేశీ మార్కెట్లలో అభివృద్ధి చెందుతున్న కస్టమర్ డిమాండ్లను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తూనే ఉంటుంది." అన్నారు

## బి2బి మార్కెటర్లలో పెద్ద ప్రచార ఆందోళన లో 90% మంది : లింక్డ్ఇన్



నేటి అధిక-స్టేక్స్, అత్యంత సంక్లిష్టమైన బి2బి ల్యాండ్స్కేప్లో, భారతదేశంలోని 90% బి2బి మార్కెటర్లు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం వారి అతిపెద్ద ప్రచార ఆందోళన అని లింక్డ్ఇన్ నుండి కొత్త పరిశోధన వెల్లడించింది. మరియు, పోటీదారులకు ఓడిపోకుండా ఉండటానికి వీడియోలో పెట్టుబడి పెట్టడం తప్పనిసరి అని 62% మంది అంటున్నారు. దలింక్డ్ఇన్ యొక్క '2025 బి2బిమార్కెటర్ సెంటిమెంట్ రీసెర్చ్' 13 దేశాలలో - భారతదేశం, ఆస్ట్రేలియా, సింగపూర్, యుఎస్ ఏ , యుఎస్ ఏ, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్ స్పెయిన్, ఇటలీ, స్వీడన్, బ్రెజిల్ మరియు యుఎస్ఏ - 3,000 కంటే ఎక్కువ బి2బి మార్కెటర్లను సర్వే చేసింది - ఈ రోజుల్లో పోటీతత్వం ఎక్కువగా ఉన్నందున 80% మంది భారతీయ బి2బి మార్కెటర్లు ప్రత్యేకంగా నిలబడటానికి సృజనాత్మక వ్యూహాలలో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారని వెల్లడించింది. బి2బి మార్కెటర్లు తక్కువతో ఎక్కువ చేస్తూ, దిగువ స్థాయిలో ప్రభావాన్ని ప్రదర్శించడానికి పెరుగుతున్న ఒత్తిడిని ఎదుర్కొంటున్నందున, భారతదేశంలోని 97% బి2బి మార్కెటర్లు ప్రస్తుత ప్రకృతి దృశ్యంలో ప్రత్యక్ష అమ్మకాలను పొందడానికి వీడియో మరియు ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ అత్యంత ప్రభావవంతమైన వ్యూహాలలో ఒకటి అని అంటున్నారు.

## హ్యుందాయ్ 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం'




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సమగ్రమైన 'పర్యావరణ మాసం' చొరవను ప్రారంభించడం ద్వారా 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం'ను జరుపుకుంటోంది. జూన్ 2025 అంతటా, కస్టమర్లలో పర్యావరణ స్పృహతో కూడిన పద్ధతులను ప్రోత్సహించడానికి హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ వినూత్నమైన మరియు కస్టమర్-కేంద్రీకృత కార్యకలాపాల శ్రేణిని ప్రారంభిస్తుంది.

ఈ చొరవపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ లో, స్థిరత్వం అనేది ఒక రోజుతో ముడిపడిన వ్యవహారం కాదు, ఇది మా ఆవిష్కరణ, ఉత్పత్తులు మరియు కమ్యూనిటీ చొరవలను నడిపించే ప్రధాన విలువ. ఈ పర్యావరణ నెలలో, బాధ్యతాయుతమైన డ్రైవింగ్, పర్యావరణ స్పృహ కలిగిన వాహన సంరక్షణ లేదా ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడం ద్వారా అర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో వారికి సహాయపడటానికి మేము మా కస్టమర్లకు సాధికారత కల్పిస్తున్నాము. కలిసి, మనం కలిసి పచ్చదనంతో కూడిన, మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించగలము." అన్నారు,

# లాభాల్లో ముగిసిన సూచీలు

## సెన్సెక్స్ 746 పాయింట్లు, నిఫ్టీ 252 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆర్బీఐ ప్రకటనకు ముందు ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు కీలక వడ్డీ రేట్ల సవరించిన అనంతరం దూసుకెళ్లాయి. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్లోనూ కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్బీఐ.. ఇప్పుడు ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అప్పటి వరకు నష్టాల్లో ట్రేడయిన సూచీలు ఈ ప్రకటనతో లాభాల బాట పట్టాయి. బ్యాంక్, ఆటో, రియాల్టీ షేర్లు రాణించాయి. ఒక దశలో సెన్సెక్స్ 800 పాయింట్ల మేర పెరగ్గా.. నిఫ్టీ 25,000 పైన స్థిరపడింది.



సెన్సెక్స్ ఉదయం 81,434.24 పాయింట్ల (క్రితం ముగింపు 81,442.04) వద్ద ఫ్లాట్గా ప్రారంభమైంది. ఆర్బీఐ ప్రకటన ముందు కాసేపు నష్టాల్లో ట్రేడయింది. ఆ తర్వాత రాణించిన సూచీ ఇంట్రాడేలో 82,299.89 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 746 పాయింట్ల లాభంతో 82188.99వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 25,029 వద్ద గరిష్ఠాన్ని తాకి.. చివరకు 252 పాయింట్ల లాభంతో 25003 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ఫిన్సర్వ్, ఎటర్నల్, టాటా స్టీల్, ఎంఅండ్ఎం, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. భారతీ ఎయిర్టెల్, సన్ఫార్మా మాత్రమే నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.06 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,379 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# సామ్సంగ్ గేలాక్సీ ఎస్ 25 అల్ట్రా ధర తగ్గింపు

గురుగ్రామ్ : దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్25 అల్ట్రాపై అద్భుతమైన పరిమిత-కాల ఆఫర్ను ప్రకటించింది. మొదట్లో రూ. 129999 ప్రారంభ ధరతో లభించిన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా ఇప్పుడు కేవలం రూ. 117999 వద్ద అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై ప్రత్యేక ధర వద్ద రూ. 12000 తక్షణ క్యాష్బ్యాక్ కూడా కలిసి ఉంటుంది.

వినియోగదారులకు ఈ ఆఫర్ , మరింత ఆకర్షణీయంగా మలుస్తూ , గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐ తో కూడా అందుబాటులో ఉంది. మెరుగైన లభ్యత కోరుకునే వినియోగదారులు నెలకు రూ. 3278 నుండి ప్రారంభమయ్యే నో-కాస్ట్ ఈఎంఐ ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఈ ప్రత్యేక ఆఫర్లు కస్టమర్లకు సామ్సంగ్ యొక్క ప్రతిష్టాత్మకమైన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాను సొంతం చేసుకోవటానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తాయి, ఇది సామ్సంగ్ యొక్క అత్యంత సహజమైన మరియు




సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరుడిగా కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది.

గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాలో, మల్టీమోడల్ సామర్థ్యాలతో కూడిన ఏఐ ఏజెంట్లు ఒన్ యుఐ 7 ప్లాట్ఫామ్లో ఏకీకృతం చేయబడి, యాప్లలో సంక్లిష్టమైన పనులను సజావుగా నిర్వహించడానికి మరియు ప్రసంగం, వచనం, వీడియోలు మరియు చిత్రాల ద్వారా సహజ వినియోగదారు సంభాషణలను ప్రారంభించడానికి వీలు కల్పిస్తాయి. నౌ బ్రీఫ్ రోజు మొత్తం మార్గనిర్దేశం చేయడానికి తగిన సూచనలను అందిస్తుంది , నౌ బార్ కొనసాగుతున్న కార్యకలాపాలకు కొత్త కేంద్రాన్ని అందిస్తుంది. రైటింగ్ అసిస్ట్ మెరుగైన ఉత్పాదకత నుండి డ్రాయింగ్ అసిస్ట్ ద్వారా విడుదల చేయబడిన అపరిమిత సృజనాత్మకత వరకు, గెలాక్సీ ఏఐ యొక్క విస్తరించిన సామర్థ్యాలు వినియోగదారులను వారి దైనందిన జీవితంలోని ప్రతి అంశంలో శక్తివంతం చేస్తూనే ఉంటాయి.

గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాతో సంభాషణలు కూడా మరింత సహజంగా ఉంటాయి. ఒకే ఒక ఆదేశంతో, వినియోగదారునికి ఇష్టమైన క్రీడా జట్టు షెడ్యూల్ను సౌకర్యంగా కనుగొని సామ్సంగ్ క్యాలెండర్కు జెమిని, జోడించగలదు. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాకు శక్తినిస్తూ, గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్ఫారమ్ మరింత ప్రతిస్పందించే ఏఐ అనుభవాల కోసం ఆన్-డివైస్ ప్రాసెసింగ్కు ఇంధనం అందిస్తుంది. గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మెరుగైన రే ట్రేసింగ్తో కూడా అమర్చబడి ఉంది, ఇది సున్నితమైన , మరింత వాస్తవిక మొబైల్ గేమింగ్ను చేస్తుంది.

### ఇంటర్నేషనల్ డాక్టోరల్ కొలోక్వియం

# దరఖాస్తులకు కెఎల్హెచ్ జిబిఎస్ ఆహ్వానం

హైదరాబాద్, : హైదరాబాద్లోని కెఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ (కెఎల్హెచ్ జిబిఎస్) 2025 ఆగస్టు 08-09 తేదీలలో జరగనున్న ఇంటర్నేషనల్ డాక్టోరల్ కొలోక్వియం ప్రారంభ ఎడిషన్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రధాన విద్యా సమావేశం ఔత్సాహిక స్కాలర్లు మొదలు ప్రస్తుత స్కాలర్ల వరకూ నిర్వహణ, సాంకేతికత, ఆవిష్కరణ మరియు సామాజిక శాస్త్రాలు వంటి విభిన్న రంగాలలో పరిశోధనలను ప్రదర్శించడానికి, చర్చించడానికి మరియు మెరుగుపరచడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగపడుతుంది.



సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ యొక్క ప్రధాన కార్యక్రమం, కొలోక్వియం యొక్క బ్రోచర్ విడుదల మరియు ప్రారంభోత్సవం తర్వాత అధికారికంగా ప్రారంభించబడింది. "ఏఐ యుగంలో స్థిరత్వం, బాధ్యతాయుతమైన మరియు ప్రతిస్పందన పరిశోధన కోసం డాక్టోరల్ చర్చలు " అనే నేపథ్యంతో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ప్రపంచ ఔచిత్యంతో బలమైన, అంతర్-విభాగ పరిశోధన సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కెఎల్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పరిశోధనా పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. "నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా రంగంలో, పరిశోధన ప్రభావవంతంగా ఉండటానికి క్రమశిక్షణా సరిహద్దులను దాటి వెళ్ళాలి. ఈ కొలోక్వియంను యువ పరిశోధకులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణులు సహకరించగల, విమర్శించగల మరియు భవిష్యత్తును రూపొందించే ఆలోచనలను సహ-సృష్టించగల జ్ఞాన సంగమంగా భావించాలి " అని ఆయన అన్నారు.

# రూ. 900 కోట్ల రుణాలిచ్చిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్

ముంబై:42,700 మందికి పైగా ఖాతాదారులు తమ సంప్రదాయ పాలసీలపై లోన్లు పొందారు. పాలసీపై లోన్ అనేది అనూహ్య ఆర్థిక అవసరాలను తీర్చడానికి సులభంగా డబ్బు అందించే మార్గంగా నిలుస్తోంది. 98% కంటే ఎక్కువ లోన్లు 24 గంటల లోపలే మంజూరయ్యాయి. దీనివల్ల ఖాతాదారులు తక్షణ ఆర్థిక అత్యవసరాలను తీర్చుకుంటూనే తమ దీర్ఘకాలిక పొదుపు లక్ష్యాలు మరియు జీవిత బీమా ప్రయోజనాలను కొనసాగించగలుగుతున్నారు.

ఈ లోన్లు BFSI రంగంలో అత్యంత తక్కువ వడ్డీ రేటుతో అందుబాటులో ఉన్నాయి. అంతేకాక, ఇది పూర్తిగా డిజిటల్ ప్రక్రియ కావడంతో ఎటువంటి పేపర్వర్క్ అవసరం లేదు.

ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నవారిలో 52% మందికి పైగా ఖాతాదారులు కంపెనీ వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా లోన్ పొందారు, ఇది సౌలభ్యం మరియు వేగవంతమైన సేవకు నిదర్శనంగా నిలుస్తోంది.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఖాతాదారులకు సంప్రదాయ పాలసీలపై రూ. 900 కోట్లకు పైగా రుణాలు ఇచ్చింది. తద్వారా అనూహ్యమైన ఆర్థిక అత్యవసరాలకు కావాల్సిన నిధులను సమకూర్చుకునేందుకు కస్టమర్లకు తోడ్పడింది.

ICICI PRUDENTIAL LIFE INSURANCE

దీర్ఘకాలిక ప్రణాళికలైన జీవిత బీమా మరియు పొదుపు లక్ష్యాలు దెబ్బతినకుండా నిధులను సమకూర్చుకోవడంలో కస్టమర్లకు తోడ్పడుతుంది కాబట్టి పాలసీపై రుణం అనేది ఎంతో ఉపయోగకరమైన ఫీచరుగా నిలుస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో, 42,700 మందికి పైగా ఖాతాదారులకు కంపెనీ ఈ రుణాలను అందించింది.

"లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఒక దీర్ఘకాలిక సాధనం. పాలసీ గడువు ముగిసేంత వరకు అంకితభావంతో కొనసాగించడమనేది ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడానికి కీలకంగా ఉంటుంది. అయితే, ఖాతాదారులకు ఎప్పుడైనా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావొచ్చనే విషయం మాకు తెలుసు. అందుకే ఈ లోన్ ఫీచర్ను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచిస్తున్నాం. ఇది తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడంలో సహాయపడుతుంది. అదే సమయంలో తమ పొదుపు ప్రణాళికను కూడా యథాప్రకారం కొనసాగించుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. ఖాతాదారులు తమ పాలసీ 'సరెండర్ వ్యాల్యూ'లో 80% వరకు రుణం పొందవచ్చు.

మా అన్ని సేవా కేంద్రాలు (టచ్ పాయింట్లు) ఖాతాదారుల పాలసీపై లోన్ అభ్యర్థనలను స్వీకరించి, వేగంగా ప్రాసెస్ చేసే విధంగా ఉంటాయి. ముఖ్యంగా, 98% పైగా రుణాలు 24 గంటలలోపే మంజూరయ్యాయి. ఇవన్నీ పేపర్లెస్ విధానంలోనే జరిగాయి.

పాలసీపై లోన్ తీసుకున్న ఖాతాదారులు ఎక్కువగా డిజిటల్ టచ్ పాయింట్లయిన వెబ్సైట్ మరియు మొబైల్ యాప్లను ఉపయోగించుకున్నారు. 52% మంది ఖాతాదారులు కంపెనీ వెబ్సైట్ లేదా యాప్ ద్వారా లోన్ పొందారు. రుణ చెల్లింపు ప్రక్రియను కూడా సరళతరం చేసి, పూర్తిగా డిజిటల్ చేశాము. తద్వారా ఖాతాదారులు రుణ వ్యవధి ఆసాంతం సులభంగా నిర్వహించుకునేందుకు వీలవుతుంది.

2025 ఆర్థిక సంవత్సరంలో పాలసీపై లోన్ తీసుకునే ఖాతాదారుల సంఖ్య 60% వృద్ధి చెందింది. చాలా మందిలో దీర్ఘకాలిక పెట్టుబడిగా పాలసీని కొనసాగించాలనే నిబద్ధత ఉందనేందుకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

పాలసీపై తీసుకునే లోన్ అనేది ఖాతాదారుల క్రెడిట్ స్కోర్పై ఎటువంటి ప్రభావం చూపకపోవడం గమనార్హం.

ఈ లోన్ ద్వారా పాలసీ ప్రీమియంలు కూడా చెల్లించే వెసులుబాటు ఉండటం మరో విశేషం. తద్వారా పాలసీ మరియు దాని ప్రయోజనాలు నిరంతరం కొనసాగుతాయి" అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ తెలిపారు.

## గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్



ముంబై గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ మరియు భామ్లా ఫౌండేషన్ సంయుక్తంగా, యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ మద్దతుతో బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే ప్రచారాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమం, ప్లాస్టిక్ కాలుష్యం వంటి కీలక పర్యావరణ సమస్యలను పరిష్కరించడంపైనా, భూమిపై సమతౌల్యత పునరుద్ధరణ, ప్రాణుల మనుగడకు తోడ్పడటం కోసం నేల, మొక్కలు, ప్రకృతిని పరిరక్షించాల్సిన అవసరంపై అవగాహన పెంచడంపై ప్రధానంగా దృష్టి పెట్టేదిగా ఉంది.

"మానవులు, ప్రకృతికి అత్యంత ప్రాధాన్యతనివ్వడమనేది గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ పాటించే కీలక విలువల్లో ఒకటి. పర్యావరణహిత విధానాల విషయంలో గత పదేళ్లలో మేము గణ నీ యమైన పురోగతి సాధించాం. మేము ఉపయోగించే విద్యుత్తులో 64% పునరుత్పాదక ఇంధనం నుండే వస్తోంది. మేము ఉపయోగించే ప్లాస్టిక్ ప్యాకేజింగ్ను 20 శాతం పైగా తగ్గించాము. మేము తయారు చేసే ప్లాస్టిక్ ప్యాకేజింగ్ను పూర్తిగా 100 శాతం తిరిగి సేకరించి, రీసైకిల్ చేస్తాము" అని గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రెజ్ తెలిపారు.

# ఒప్పో కె 13 ఎక్స్ త్వరలో వస్తుంది

న్యూఢిల్లీ: ఒప్పో కె సిరీస్ లైనప్కి సరికొత్త చేరికను పరిచయం చేయడానికి సిద్ధంగా ఉంది ఒప్పో కె 13 ఎక్స్ 5 .ఇ. స్థితిస్థాపకత మరియు పనితీరును సమానంగా కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించబడిన ఒప్పో కె 13 ఎక్స్ భారతదేశ పోటీ మధ్య-శ్రేణి స్మార్ట్ఫోన్ విభాగానికి మన్నిక-మొదటి విధానాన్ని తీసుకువస్తుంది.




నేటి యువత యొక్క డైనమిక్ అవసరాలకు మద్దతుగా రూపొందించబడినఒప్పో కె 13 ఎక్స్, సాధారణం కంటే ఎక్కువ పరికరాలను రూపొందించడంలో ఒప్పో యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది మన్నికతో, ఒప్పో కె 13 ఎక్స్ భారతీయ వినియోగదారుల కోసం రూపొందించిన విలువ-ఆధారిత ఆవిష్కరణలను అందించే బ్రాండ్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్ బలం, డిజైన్ మరియు ఆచరణాత్మకతను సజావుగా సమతుల్యం చేయడానికి రూపొందించబడింది - వినియోగదారులు ప్రతిరోజూ మరిన్ని చేయడానికి వీలు కల్పిస్తుంది.

## మేక్ మైట్రిప్ రైళ్ల 'సీట్ల లభ్యత అంచనా ఫీచర్'

make my trip
Dil toh roaming hai

గురుగ్రామ్ : భారతదేశంలో రిజర్వుడు రైలు టిక్కెట్లు బయలుదేరేందుకు 60 రోజుల ముందు నుంచి కూడా బుకింగ్ కోసం తెరిచి ఉంటాయి. అయితే, చాలా మంది ప్రయాణికులు తమ ప్రణాళికలను ప్రయాణతేదీ చాలా దగ్గరగా ఉన్నప్పుడు మాత్రమే ఖరారు చేసుకుంటారు. మేక్మైట్రిప్ డేటా ప్రకారం దాదాపు 40% మంది వినియోగదారులు పలు సెషన్లలో, తరచుగా చాలా రోజుల పాటు ఈ ప్రక్రియ సాగే విధంగా రైలు టిక్కెట్లను బుక్ చేసుకుంటారు. ఈ వినియోగదారులలో, దాదాపు 70% మంది వెయిట్లిస్ట్ చేసిన టిక్కెట్లను బుక్ చేసుకుంటారు, ఎందుకంటే వారి ప్లానింగ్స్ స్థిరపడే సమయానికి ధృవీకరించబడిన సీట్లు అందుబాటులో ఉండవు. ప్రయాణికులకు వారు ఏ రైలు కోరుకుంటు న్నారో తెలిసినప్పటికీ, ఎంతకాలం సీట్లు అందుబాటులో ఉంటాయో అనే విషయంలో వారికి తరచుగా నమ్మదగిన అవగాహన ఉండదు, దీని వలన సకాలంలో ప్లాన్ చేసుకోవడం కష్టమవుతుంది.రైలు ప్రయాణికులు మెరుగ్గా ప్లాన్ చేసుకోవడంలో సహాయపడటానికి, మేక్మైట్రిప్ సీట్ అవైలబిలిటీ ఫోర్ కాస్ట్ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

"భారతీయ రైలు ప్రయాణీకుల అవసరాలను అంచనా వేయడం, పరిష్కరించడం అనే మా లక్ష్యంపై మేం దృష్టి సారించాం. సీట్ల లభ్యత అంచనా అనేది ఆ ప్రయత్నం ఫలితంగా ఉంది. ఇది డేటా సైన్స్లో బాగా లోతు గా అనుసంధానమై ఉంది. సజావుగా ఉండేలా నిర్మించబడింది. లక్షలాది మంది వినియోగదారులకు ప్లానిం గ్ సవాలును పరిష్కరించడానికి రూపొందించబడింది. ఇది మా రైలు స్టాక్కు బలమైన జోడింపుగా ఉంది, ఇది రైలు ప్రయాణాన్ని మరింత ఊహించదగినదిగా, ప్రయాణాన్ని తక్కువ ఒత్తిడితో కూడుకున్నదిగా చేయ డంలో సహాయపడుతుంది" అని మేక్మైట్రిప్ సహ వ్యవస్థాపకులు, గ్రూప్ సీఈఓ రాజేష్ మాగో అన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఐఈటి ఇండియా స్కాలర్ షిప్ లు

ప్రపంచంలోని అతిపెద్ద ప్రొఫెషనల్ ఇంజనీరింగ్ సంస్థలలో ఒకటైన భారతదేశం - ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీర్లకు దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక గౌరవాలలో ఒకటైన ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇండియా స్కాలర్షిప్ అవార్డు యొక్క 9వ ఎడిషన్ కోసం దరఖాస్తులు ఇప్పుడు జూన్ 22, 2025న ముగుస్తాయని ప్రకటించింది, ఈ అవకాశాన్ని మరో మూడు వారాల పాటు పొడిగించింది. పొడిగింపు గురించి మాట్లాడుతూ, ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇండియాలో అవార్డులు స్కాలర్షిప్ల మేనేజర్ అజయ్ సలారియా మాట్లాడుతూ, "గడువును పొడిగించడం ద్వారా, ఈ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి మరిన్ని మంది ఇంజనీరింగ్ విద్యార్థులను ప్రోత్సహించాలనుదకుంటున్నాము. బహుమతి డబ్బుతో పాటు, షార్ట్లిస్ట్ చేయబడిన విద్యార్థులు జాతీయ గుర్తింపు, ప్రధాన పరిశ్రమ ఈవెంట్లలో వారి పనిని ప్రదర్శించే అవకాశాలు మరియు ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సభ్యత్వం ద్వారా ఇంజనీరింగ్ నిపుణుల ప్రపంచ నెట్వర్క్కు ప్రాప్యత పొందుతారు. 2024లో, భారతదేశం అంతటా 2,000 కంటే ఎక్కువ నగరాలు మరియు 2,260 కళాశాలల నుండి విద్యార్థుల నుండి మాకు 65,000 కంటే ఎక్కువ ఎంట్రీలు వచ్చాయి మరియు ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహాన్ని మేము ఆశిస్తున్నాము." అన్నారు.




## కొత్త ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం ఫోన్ పే యుపిఐ

PhonePe

ఫీచర్ ఫోన్ల కోసం యుపిఐ -ఆధారిత చెల్లింపులను ప్రారంభించడానికి సంభాషణ ఎంగేజ్మెంట్ ప్లాట్ఫామ్ గుప్షప్ యొక్క యాజమాన్య 'జిఎస్ పే ' టెక్నాలజీ స్టాక్ ఐపి కొనుగోలును ఫోన్ పే లిమిటెడ్ ప్రకటించింది. ఈ కొనుగోలు గురించి ఫోన్పే సహ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ అయిన సమీర్ నిగమ్ మాట్లాడుతూ, "జిఎస్ పే టెక్నాలజీ స్టాక్ను కొనుగోలు చేయడం మరియు భారతదేశంలోని విస్తృత ఫీచర్ ఫోన్ వినియోగదారుల స్థావరానికి యుపిఐ చెల్లింపులను తీసుకురావడానికి దీనిని ఉపయోగించడం పట్ల మేము ఉత్సాహంగా ఉన్నాము. ఈ వినియోగదారుల విభాగం చారిత్రాత్మకంగా డిజిటల్ ఆర్థిక పరిశ్రమ మరియు విస్తృత స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ద్వారా తక్కువగా సేవలు పొందుతోంది. ఈ ఫీచర్ ఫోన్ కస్టమర్లలో కోట్లాది మంది భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ చెల్లింపుల మార్కెట్లో పాల్గొనడానికి మేము వీలు కల్పించగలమని మేము ఆశిస్తున్నాము." అన్నారు. పరిశ్రమ డేటా ప్రకారం, 2024లో భారతదేశంలో దాదాపు 24 కోట్ల మంది ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఉన్నారు మరియు రాబోయే ఐదు సంవత్సరాలలో అదనంగా ది15 కోట్ల ఫీచర్ ఫోన్ షిప్మెంట్లు జరుగుతాయని భావిస్తున్నారు. పరిశ్రమ డేటా ప్రకారం, 2024లో భారతదేశంలో దాదాపు 24 కోట్ల మంది ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఉన్నారు మరియు రాబోయే ఐదు సంవత్సరాలలో అదనంగా ది15 కోట్ల ఫీచర్ ఫోన్ షిప్మెంట్లు జరుగుతాయని భావిస్తున్నారు.

న్యూఢిల్లీ : ఆగస్టు 3న ఒకే షిఫ్టో నీట్– పీజీ 2025 పరీక్షను నిర్వహించడానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ కి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. పరీక్షను నిర్వహించడానికి రెండు నెలల కంటే ఎక్కువ సమయం కోరడాన్ని మొదట ప్రశ్నించిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్లతో కూడిన ధర్మాసనం, ఆ తర్వాత కారణాలు నిజాయతీగా ఉన్నాయని పేర్కొంది.అయితే పరీక్షను నిర్వహించడానికి ఎన్ బిఈకి ఇక సమయం ఇవ్వబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మే 30న సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల ప్రకారం, పరీక్షను ఒకే షిఫ్టో నిర్వహించాల్సి ఉందని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ కోర్టుకు తెలిపింది. అందువల్ల దాదాపు 1,000 పరీక్షా కేంద్రాలు అవసరమని చెప్పింది. జూన్ 15న జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మధ్య నిర్వహిస్తామని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ పేర్కొంది.

# నీట్ పీజీ పరీక్ష నిర్వహణకు సుప్రీంకోర్టు అనుమతి

మే 30న సుప్రీం ఏం చెప్పిందంటే? : వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే నీట్కు సంబంధించి సుప్రీంకోర్టు మే 30న కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్15న జరగనున్న నీట్–పీజీ 2025ను ఒక షిఫ్టోనే ముగించాలని జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ ఎన్.వి.అంజారియా ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించడం కొన్ని సమస్యలకు కారణమవుతోందని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నాపత్రాలు ఎప్పటికీ ఒకే విధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కు ర్యాంకు నిర్ధారణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకునే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది. దేశమంతా ఒకే షిఫ్టో పరీక్ష నిర్వహించడం కష్టంకాబోదని చెబుతూ అధికారుల అభ్యంతరాలను తోసివుచ్చింది. ఆ తర్వాత జూన్ 15న జరగాల్సిన నీట్ పీజీ పరీక్ష వాయిదా వేస్తున్నట్లు ఎన్బీఈ ప్రకటించింది.




# శతాబ్దపు కల సాకారమైన వేళ

● చినాబ్పై చికుబుకు రైలు ప్రయాణం ● ప్రపంచంలోనే ఎత్తైన వంతెన ప్రారంభం
● జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ ● కశ్మీర్ను భారత్లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానమే లక్ష్యం
● రూ.40వేల కోట్లతో జమ్మూలో అభివృద్ధికి బాటలు ● ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలవంచదని స్పష్టీకరణ




దినార్ : శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెన ను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. కట్రా నుంచి కశ్మీర్కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కట్రాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్రా–శ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను కూడా ప్రారంభించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపుర్లోని ఎయిర్ఫోర్స్ స్టేషన్లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్రాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.

చినాబ్ వంతెన ప్రత్యేకతలివీ..

రైలు మార్గం ద్వారా కశ్మీర్ను భారత్లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపుర్–శ్రీనగర్–బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన భాగం. చినాబ్ నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. దీని ప్రారంభంతో జమ్మూ నుంచి శ్రీనగర్కు ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించినట్లు తెలుస్తోంది. 2002లో అటల్ బిహారీ వాజ్పేయీ హయాంలో ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. అంటే ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత ఇది పూర్తయింది.

కశ్మీర్లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని పాకిస్థాన్ కుట్ర పన్నుతోందని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు దేశం పర్యాటకానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లోని పేదలపై పాక్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. తద్వారా ఇక్కడి పేదల పొట్టగొట్టాలని పాక్ చూస్తోందని దుయ్యబట్టారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేదిలేదని ప్రధాని స్పష్టం చేశారు. పాక్ కుయుక్తులను ఎప్పటికప్పుడు భారత్ ఎండగడుతూనే ఉంటుందన్నారు. కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న కల నేటికి సాకారమైందని మోదీ అన్నారు. చినాబ్ వంతెన ప్రారంభం సందర్భంగా కట్రాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ కీలకోపన్యాసం చేశారు. భారతీయ ఇంజినీర్ల నైపుణ్యానికి అంజీఖాడ్ రైల్వే తీగల వంతెన ఒక నిదర్శనం కొడియాడారు.





కశ్మీర్ అభివృద్ధే మా ధ్యేయం!

మాతా వైష్ణోదేవి ఆశీర్వాదం వల్ల జమ్మూకశ్మీర్ను మరింత అభివృద్ధి చేసుకుంటున్నాం. దాదాపు రూ.40వేల కోట్లతో జమ్మూలో అభివృద్ధికి బాటలు వేశాం. బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక నేటికి కార్యరూపం దాల్చింది. అందుకే చినాబ్ రైల్వే బ్రిడ్జ్, అంజిర్ వంతెనలు జాతికి అంకితం చేశాం. మాటల్లో కాదు చేతల్లో అభివృద్ధి చేసి చూపించాం. ఇకపై జమ్మూకశ్మీర్ అభివృద్ధి మరింతగా కొంత పుంతలు తొక్కుతుంది.
– ప్రధాని మోదీ

మాటల్లో కాదు – చేతల్లో చేసి చూపించాం

జమ్మూకశ్మీర్ సహా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు పేదలను రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని ఆయన విమర్శించారు.



జమ్మూకశ్మీర్లో గత ఐదేళ్లలో 5 కొత్త వైద్య కళాశాలు ప్రారంభించాం. దీనితో మెడికల్ సీట్లు 500 నుంచి 1300కు పెరిగాయి. మా హయాంలో 4 కోట్ల మంది పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 50 కోట్ల మంది ప్రజలకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించాం. ఎన్డీఏ హయంలో 50 కోట్ల జన్ధన్ ఖాతాలు తెరవబడ్డాయి. స్వచ్ఛభారత్ కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించాం. జల్జీవన్ మిషన్ కింద 12 కోట్ల ఇళ్లకు వాటర్ కనెక్షన్ ఇచ్చాం. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏకంగా 10 కోట్ల మంది రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నాం.
– ప్రధాని మోదీ

ఉగ్రవాదానికి భారత్ తలవంచదు: మోదీ

ఈ సందర్భంగా పాకిస్థాన్పై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ఇకపై ఆపరేషన్ సిందూర్ పేరు విన్నప్పుడల్లా పాకిస్థాన్కు ఓటమి గుర్తుకువస్తుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలవంచదని స్పష్టం చేశారు. అయితే ఈ పోరాటంలో జమ్మూకశ్మీర్ యువత ఐక్యంగా ఉండాలని మోదీ పిలువునిచ్చారు. అలాగే భారత్–పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో ఇళ్లు దెబ్బతిన్నవారికి అదనంగా రూ.2 లక్షలు అందించనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల కోసం రూ.1 లక్ష ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.



# జీ-7 సదస్సుకు భారత్కు ఆహ్వానం

● ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్
● కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సు



దిల్లీ: కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు తెలిపారు. శ్రీశ్రీభారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ–7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# రాజ్యసభకు కమల్ హాసన్ నామినేషన్

● మరో ముగ్గురు డీఎంకే నేతలు నామినేషన్లు ● తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సహా పలువురు నేతలు హాజరు



చెన్నై : మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ శుక్రవారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. చెన్నై సెక్రటేరియట్లో జరిగిన ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఆయనతో పాటు ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్, ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మా సైతం డీఎంకే తరవున నామినేషన్ దాఖలు చేశారు. మరో ఇద్దరు అన్నా డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు.ఇటీవల తన తాజా చిత్రం థగ్ లైఫ్ ఈవెంట్లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్ను కమల్ హాసన్ వాయిదా వేసుకున్నారు. ఈ సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. థగ్ లైఫ్ చిత్రం గురువారం విడుదలవడంతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.తమిళనాడులో త్వరలో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం 2025 జూలై 25న ముగియనుండడంతో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే జూన్ 2న ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 9న ముగియనుంది. ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే వెల్లడించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది.

2018లో కమల్ హాసన్ స్థాపించిన ఎంఎన్ఎం పార్టీ విపక్ష ఇండియా కూటమిలో భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి ఇది మద్దతు ప్రకటించింది. ఇందుకుగాను జరిగిన ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. దీంతో 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అప్పట్లో అంగీకరించింది.

# ఎలాన్ మస్క్.. ఓ అక్రమ గ్రహాంతరవాసి

● స్టీవ్ బెనాన్ సంచలన వ్యాఖ్యలు ● వెంటనే దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పరస్పరం బహిరంగ విమర్శలు చేసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. అధ్యక్ష ఎన్నికలకు ముందు చెట్టపట్టాల్ వేసుకొని తిరిగే ఈ ఇద్దరూ భిన్న ధృవాలుగా మారిపోవడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ట్రంప్నకు అత్యంత సన్నిహితుడు, గతంలో శ్వేత సౌధం సలహాదారుడిగా పని చేసిన స్టీవ్ బెనాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మస్క్ను ఓ అక్రమ గ్రహాంతరవాసిగా అభివర్ణించారు. వెంటనే అయన్ను దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మస్క్కు చెందిన స్పేస్ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బెనాన్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా ప్రభుత్వం మస్క్ ఇమ్మిగ్రేషన్ అంశంపై విచారణ చేపట్టాలి. ఎందుకుంటే ఆయన వేరే గ్రహం నుంచి అక్రమంగా అమెరికాకు వచ్చినట్లున్నారు. వెంటనే ఆయన్ను దేశ బహిష్కరణ చేయాలి అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కొరియా యుద్ధం నాటి చట్టాల ప్రకారం.. దేశ రక్షణ ఉత్పత్తులు, ఆయుధాలు, వైద్య సామగ్రి తదితర ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వ ఒప్పందాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు ప్రైవేటు వ్యాపారులను ఆదేశించే అధికారం అధ్యక్షుడికి ఉంటుంది. ఆ చట్టాన్ని అధ్యక్షుడు ట్రంప్ వెంటనే ఉపయోగించాలని బెనాన్ కోరారు.

తక్షణమే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ను విడుదల చేసి.. స్పేస్ఎక్స్ సంస్థపై చర్యలు తీసుకోవాలన్నారు. అర్ధరాత్రిలోగా ఆ సంస్థను సీజ్ చేయాలని కోరారు. అంతేకాకుండా అమెరికా రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్ నుంచి చైనాకు సంబంధించిన కీలక సమాచారాన్ని మస్క్ తస్కరించేందుకు ప్రయత్నించారని బెనాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. మస్క్కు భద్రత నిలిపివేయాలని, అంతేకాకుండా ఆయనకు చెందిన సంస్థలతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు.

మే నెలలో తీసుకొచ్చిన రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడంతో ట్రంప్తో దూరం పెరిగింది. ఈ క్రమంలోనే ట్రంప్పై మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టీన్తో ట్రంప్నకు సంబంధాలు ఉన్నాయని మస్క్ బహిరంగ ప్రకటన చేయడంతో ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు తెగిపోయాయి. ఈ నేపథ్యంలోనే స్పేస్ఎక్స్ డ్రాగన్ సేవలు విరమించుకుంటానని మస్క్ ప్రకటించారు. అందుకు దీటుగా స్పందించిన ట్రంప్.. ఆయనకు ప్రభుత్వంతో ఉన్న కాంట్రాక్టులు రద్దు చేస్తే బిలియన్ డాలర్లు మిగులుతాయన్నారు. అయితే, నేరుగా అధ్యక్షుడిపైనే విమర్శలకు దిగిన మస్క్.. ఈ వ్యవహారానికి ఇక్కడితో ముగింపు పలుకుతారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.



# బీజాపూర్లో ఎన్కౌంటర్..

తెలంగాణకు చెందిన మావోయిస్టు నేత మృతి



చర్ల: చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్జిల్లాలో నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందారు. అతడి స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచరా. భాస్కర్పై రూ. 25లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలిలో ఏకే–47ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నాయి.

# సింధు జలాలపై నిర్ణయాన్ని పునః సమీక్షించండి

● ఒప్పందంపై భారత్కు 4 లేఖలు రాసిన పాకిస్తాన్.. ● సింధూ జలాలను నిలిపి వేస్తే పాక్లో తీవ్ర సంక్షోభం ఏర్పడుతుందని ఆందోళన

న్యూఢిల్లీ: సింధూ జలాల ఒప్పందం నిలిపివేయడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ భారత్కు ఇప్పటి వరకు 4 లేఖలను రాసింది. ఒక లేఖను మే నెల ప్రారంభంలో రాయగా.. మిగతా 3 లేఖలను ఆపరేషన్ సింధూర్ తర్వాత రాసిందని పలు జాతీయ మీడియాలో కథనాలను ప్రచురిస్తున్నాయి. ఈ సందర్భంగా భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పాకిస్తాన్ జలవనరుల శాఖ నుంచి ఈ లేఖలు వచ్చినట్లు సమాచారం.

అయితే, సింధూ జలాల ఒప్పందం నిలిపి వేస్తే పాకిస్తాన్లో తీవ్ర సంక్షోభం ఏర్పడుతుందని ఓ లేఖలో పాక్ పేర్కొన్నట్లు గతంలో మీడియా కథనాలు ప్రచురించింది. ఈ అంశంపై చర్చించేందుకు పాక్ రెడీగా ఉందని టాక్. కాగా, ప్రోటోకాల్ ప్రకారం ఈ అంశాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు సమాచారం. ఇక, రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించవని.. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఇప్పటికే భారత ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాక్తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కాశ్మీర్ పైనే అని వెల్లడించారు. ఇక, ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్–పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. దీంతో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. కాగా, సింధూ, దాని ఉప నదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్తాన్ మధ్య 1960లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై నాటి భారత ప్రధాని నెహ్రూ, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు.

కాగా, 1960లో పాక్– భారత్ ఒప్పందంతో సింధూ ఉప నదుల్లో తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్కు పూర్తి హక్కులు దక్కాయి. సింధూ నదితో పాటు దాని పశ్చిమ ఉప నదులైన జీలం, చీనాబ్లపై పాకిస్తాన్కు హక్కులు లభించాయి. పహల్గామ్ ఉగ్ర దాడి త్వాత పాక్ కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత ప్రభుత్వం సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

# భారత్లో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలు




● స్టార్ లింక్కు కేంద్రం అనుమతి
● డాట్ నుంచి లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్లింక్
● ఇప్పటికే 100కు పైగా దేశాల్లో సేవలు

న్యూఢిల్లీ : దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్లింక్కు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ లైసెన్స్ జారీ చేసింది. కంపెనీ దరఖాస్తు చేసుకున్న 15 నుంచి 20 రోజుల్లోగా ట్రయల్ స్పెక్ట్రమ్ను మంజూరు చేస్తామని డాట్ వర్గాలు తెలిపాయి. డాట్ నుంచి లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్లింక్ నిలిచింది. గతంలో వన్వెబ్, రిలయన్స్ జియోలకు డాట్ లైసెన్సు జారీ చేసింది. అయితే ఇప్పటివరకు ఆ సంస్థలు కార్యకలాపాలను ప్రారంభించలేదు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్కు చెందిన స్పేస్ఎక్స్ అనుబంధ సంస్థ అయిన స్టార్లింక్ వివిధ దేశాల్లో ఇంటర్నెట్ సర్వీసులను అందిస్తోంది. సుదూర భూస్థిర ఉపగ్రహాలపై ఆధారపడే సంప్రదాయ ఉపగ్రహ సేవల మాదిరిగా కాకుండా లియో (లో ఎర్త్ ఆర్బిట్) ఉపగ్రహాల ద్వారా స్టార్ లింక్ ఈ ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలో స్టార్లింక్కు చెందిన 6,000 శాటిలైట్లు తిరుగుతుంటాయి. స్పేస్ఎక్స్ తన శాటిలైట్ ఇంటర్నెట్ ప్రాజెక్టును జనవరి 2015లో ప్రకటించగా, ఇప్పటికే 100కు పైగా దేశాల్లో ఈ సేవలు లభిస్తున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం లైసెన్స్ జారీ చేయడంతో త్వరలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది.

ఈ స్టార్లింక్తో భారత్కు ఎలా ప్రయోజనం చేకూరనుంది?

భూమి నుంచి ఈ ఉపగ్రహాలు తక్కువ దూరంలో ఉండడం వల్ల తక్కువ లేటెన్సీతో ఇంటర్నెట్ సేవలను పొందవచ్చు. స్టార్లింక్తో భాగస్వామ్యం ద్వారా జియో, ఎయిర్టెల్ భారతదేశంలోని సాధారణ నెట్వర్కు చేరుకోలేని ప్రాంతాలకు టెలికాం సేవలు అందుతాయి. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలందించేందుకు స్టార్ లింక్ ఉపయోగపడుతుంది. ఇది సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా వ్యాపారాలపై కూడా భారీ ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశ ఆర్థికాభివృద్ధికి, డిజిటలైజేషన్కు ఈ ప్రయత్నం ముఖ్యమైన అడుగుగా మారనున్నట్లు చెబుతున్నారు.

# దేశంలో 5,000 దాటిన కొవిడ్ కేసులు

● క్రమంగా పెరుగుతున్న కొవిడ్ కేసులు
● 24 గంటల్లో నలుగురు మృతి
● కేరళలోనే అత్యధిక కేసులు

న్యూఢిల్లీ దేశంలో కరోనా మహమ్మారి కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రోజురోజుకు కేసులు భారీగా నమోదు అవుతున్నాయి. ఇప్పుడు యాక్టివ్ కేసుల సంఖ్య 5,000 మార్కును దాటింది. కేరళలోనే అత్యధిక కేసులు ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్, బంగాల్, దిల్లీలో విపరీతంగా నమోదు అవుతున్నాయి. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజా వివరాలను శుక్రవారం వెల్లడించింది. తాజా లెక్కల ప్రకారం, కొవిడ్ కేసుల సంఖ్య 3,364కు చేరింది. దేశంలో 5,364 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గత 24 గంటల్లో నాలుగు మరణాలు నమోదయ్యాయి. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు 55 మంది చనిపోయారు. మే 22 నాటికి దేశంలో మొత్తం 257 మంది యాక్టివ్ కేసులు ఉన్నాయి. అయితే క్రమంగా కొవిడ్ పెరుగుతున్న కొవిడ్ కేసులను దృష్టిలో పెట్టుకుని ఆక్సిజన్, ఐసోలేషన్ వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకను సూచించింది. కొవిడ్ -19 కేసులు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తనిఖీలతో పాటుగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తుంది. డాక్టర్ సునీత శర్మ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జూన్ 2,3 తేదీల్లో విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ ప్రతిస్పందన సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ సమీక్ష సమావేశం జరిగింది. ఆ సమయంలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని వారు తెలిపారు. కింద రాష్ట్ర, జిల్లా నిఘా విభాగాలు ఇన్ఫ్లుఎంజా లైక్ ఇల్నెస్ తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇల్నెస్ లను నిశితంగా పరిశీలిస్తున్నాయని అధికారిక వర్గాలు తెలిపాయి. మార్గదర్శకాల ప్రకారం అన్ని సరీ కేసులకు మరియు 5 శాతం ఐఎల్ ఐ కేసులకు పరీక్ష సిఫార్సు చేయాలి. ఐసిఎంఆర్ విఆర్డిఎల్ నెట్వర్క్ ద్వారా హోల్ జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పాజిటివ్ సరీ నమూనాలను పంపుతారు అని చెప్పాయి.




# ఢిల్లీ ముఖ్యమంత్రిని చంపేస్తామంటూ బెదిరింపు ఫోన్ కాల్..

పోలీసులతో పాటు ఢిల్లీ సైబర్ సెల్ దర్యాప్తు

ఢిలీ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామని బెదిరింపు ఫోన్కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. ఘజియాబాద్ పోలీసులకు ఈ ఫోన్ కాల్ వచ్చింది. తరువాత ఫోన్ స్విచాఫ్ అయ్యింది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపు ఫోన్ కాల్ ఎవరు చేశారన్న విషయంపై ఆరా తీస్తున్నారు. ఢిల్లీ సైబర్ సెల్ కూడా దీనిపై దర్యాప్తు చేస్తోంది.

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాను హత్య చేస్తామంటూ ఆగంతకుడు బెదిరింపులకు పాల్పడ్డాడు. పోలీసు కంట్రోల్ రూమ్కు కాల్ చేయడం ద్వారా విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాత్ర 11 గంటల ప్రాంతంలో ఘజియాబాద్ పోలీసులకు కాల్ వచ్చింది. కాల్ వచ్చిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. ఈ విషయాన్ని ఘజియాబాద్ పోలీసులు ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పాటు, పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో, కాల్ చేసిన వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్లో ఉన్నట్లు తేలింది. కాల్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

మరోవైపు, ముఖ్యమంత్రికి బెదిరింపు తర్వాత భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. కాల్ చేసిన వ్యక్తిని గుర్తించడానికి, అతని లోకేషన్ ట్రాక్ చేయడానికి సాంకేతిక సహాయం తీసుకుంటున్నారు. ఈ విషయం తీవ్రత దృష్ట్యా ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రతను పెంచారు. దీంతో పాటు, ఢిల్లీ తోసహా ఇతర నగరాల పోలీసులు సంయుక్తంగా ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సంస్థలు కాల్ చేసిన వ్యక్తి నేపథ్యం, ఉద్దేశ్యాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.



# సీఎం రేవంత్ రెడ్డితో మీనాక్షి నటరాజన్ కీలక భేటీ

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. జుబ్లిహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు సమావేశమయ్యారు. గత పది రోజులుగా పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. పార్టీ నేతల అభిప్రాయాలను సీఎం రేవంత్ రెడ్డితో మీనాక్షి నటరాజన్ చర్చించారు. పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించి.. అలాగే అసెంబ్లీకి సంబంధించి నేతలతో ఉమ్మడి జిల్లాలకు కొంతమందిని అబ్జర్వర్స్ను నియమించారు. వారందరితో వరుసగా పది రోజులపాటు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ విషయాలన్నీ రేవంత్ రెడ్డికి మీనాక్షి వివరించారు. మీనాక్షి నటరాజన్ సమీక్షల్లో చాలా మంది నేతలు జిల్లాలు, నియోజకవర్గాల్లో ఒక నేతపై మరొక నేత ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్గా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. అన్ని విషయాలను ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపవలసిందిగా ఆమె సీఎంను కోరారు. అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. వీటన్నింటికి సంబంధించిన విషయాలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఈటల వ్యాఖ్యలు హాస్యాస్పదం

● ఇది ఆయన వ్యక్తిగతమా? బీజేపీ విధానమా? ● కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని.. గతంలో ప్రధాని సహా పలువురి నేతల ఆరోపణలు ● అందుకు భిన్నంగా కమిషన్ ఎదుట ఈటల వివరణ ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని బుకాయిస్తున్నారని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్తో కుమ్మక్కైనట్లు స్పష్టమైందని ఆరోపించారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈటెలను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈటెల ఇంకా బీఆర్ఎస్లోనే ఉన్నట్లుందని అన్నారు. కేసీఆర్ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ప్లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈటెల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటెల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడే ముఖం పెట్టుకుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్తో బీజేపీకి ఉన్న లోపాయికారీ ఒప్పందం మేరకే కేసీఆర్ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలని... లేకుంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని..బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈటెల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈటెలపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా? అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# ఈ ప్రాజెక్టు చట్ట విరుద్ధం

● బనకచర్ల ప్రాజెక్ట్ అంతర్రాష్ట్ర జలవిధానానికి వ్యతిరేకం
● ప్రాజెక్టు నిర్మాణానికి మా ప్రభుత్వం అంగీకరించదు
● బనకచర్లపై ఘాటుగా స్పందించిన మంత్రి ఉత్తమ్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్పై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి స్పందించారు. శుక్రవారం హైదరాబాద్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు, సెంట్రల్ వాటర్ కమిషన్, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి విరుద్ధమని స్పష్టం చేశారు. అంతేకాదు.. అంతర్రాష్ట్ర జల విధానానికి సైతం ఈ ప్రాజెక్ట్ విరుద్ధమన్నారు. ఈ ప్రాజెక్ట్ను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని ఆయన పునరుద్ఘాటించారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ బనకచర్ల ప్రాజెక్ట్ విషయాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్తోపాటు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్కు వేర్వేరుగా లేఖల ద్వారా వివరించామని ఆయన గుర్తు చేశారు. అయితే తమకు ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదన రాలేదని.. ఒక వేళ వస్తే అన్ని నిబంధనలను పరిశీలిస్తామంటూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ గత నెలలో లేఖ ద్వారా స్పష్టం చేశారని వివరించారు. అలాగే ఈ అంశంపై చట్టప్రకారం ముందుకు వెళ్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తమకు హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా సదరు లేఖల్లో సమగ్రంగా వివరించామని చెప్పారు. ఇక కేంద్రం చట్ట విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్కు సహకరిస్తుందని అయితే తాము అనుకోవడం లేదన్నాని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. తాము ఎంత వరకైనా పోరాడతామని స్పష్టం చేశారు. హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ అంశంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంలో కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్లు జోక్యం చేసుకుని కేంద్రాన్ని ఒప్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరుగుతుంటే గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ సహకరించిందని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ వాటా 724 టీఎంసీ.. ఏపీకి వెళితే.. విభజన అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1,254 టీఎంసీల కృష్ణా జలాలు ఏపీకి తరలించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో వృథా ఖర్చు చేయకుంటే.. కృష్ణా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మించడం ద్వారా రూ. 68 వేల కోట్లు కాళేశ్వరం నిర్మాణానికి అదనపు ఖర్చు అయ్యిందన్నారు. కృష్ణా జలాల అంశంలో తెలంగాణకు అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా? అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. 512 టీఎంసీ ఏపీకి.. తెలంగాణకు 299 టీఎంసీ కేటాయించాలంటూ సంతకం పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం కదా ? అని ఆయన సూటిగా ఆ పార్టీ నేతలను నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు అప్పుడు మోసం చేసి.. ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారంటూ ఆ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# రాజన్న కోడెలపై రాజకీయం వద్దు

● 10 ఏళ్ల పాలనలో మీరేం చేశారో చెప్పగలరా? ● గత ప్రభుత్వంలో వేములవాడకి నిధులు ప్రకటించి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు? ● మీ వల్లే కోడెలకు నేడు ఈ దుస్థితి కోడెల మృతిపై మేము వెంటనే స్పందించాం ● ఆ ఘటనపై చర్యలు తీసుకున్నాం అయినా, బురద రాజకీయం సరికాదు ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాజన్న కోడెలపై రాజకీయమొద్దని గడిచిన 10 ఏండ్లలో వేములవాడ టెంపుల్ కి సంబంధించి దేవాదాయ శాఖకు సంబంధించి బీఆర్ఎస్ పాలనలో ఏం చేశారో చెప్పగలరా? అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూటిగా ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ టెంపుల్ కి కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆమె నిలదీశారు. హామీ ఇచ్చిన నిధులు కేటాయించకపోవడం వల్లనే వేములవాడలో రాజన్న కోడెలకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహించారు. నేటి ఈ కోడెల దుస్థితికి పాపం కేసీఆర్ పాలనదేనని అన్నారు. అయితే, కోడెల ఘటన జరిగిన వెంటనే తమ ప్రభుత్వం స్పందించిందని అన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోని ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. అయినా, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో బురద రాజకీయం చేయడం సరికాదన్నారు. శుక్రవారం ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ హయాంలో సక్సెస్ ఫుల్ గా సరస్వతీ పుష్కరాలు నిర్వహించామన్నారు. పుష్కరాలకు 30 లక్షల మంది భక్తులు వచ్చినా ఎక్కడా చిన్న ఇబ్బంది జరగకుండా నిర్వహించామన్నారు. ఇక భద్రకాళి టెంపుల్ విస్తరణ పనులు కోట్లాది రూపాయలతో చేపట్టామన్నారు. యాదగిరిగుట్ట మీద కేసీఆర్ బొమ్మలను చెక్కించుకున్న వాళ్ళకి అసలు దేవుళ్ళ విషయంలో మాట్లాడే అర్హత ఉందా అని సురేఖ ప్రశ్నించారు. యాదగిరిగుట్టకి తాము రూ. 63 కేజీల బంగారంతో గోపురం తాపడం చేయించామన్నారు. సామూహిక కోటి దీపోత్సవం, పలు నదీ హారతి కార్యక్రమాలు, కాళేశ్వరం, యాదగిరిగుట్టలకు మహా కుంభాభిషేకం చేశామన్నారు. అసలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ఏనాడైనా చేశారా? దేవాదాయ శాఖలో డెవలప్మెంట్ యాక్టివిటీ జరిగిందా అంటూ నిలదీశారు. కాగా, ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల మాటలు, స్పందనలు చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవి చూస్తే తనకు ఒకటే గుర్తుకు వస్తుందని అన్నారు. పాము శివుడిపై ఒట్టేసిందట ఇంకెవరిని కాటు వేసి చంపనని ఒక రాబంధు మాట ఇచ్చిందట... ఇంకెప్పుడూ చచ్చిన పశువులను పీక్కు తిననని ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట... తోటి జంతువులను సంహరించనని ఈ కట్టుకథలు.... కల్వకుంట్ల కుట్రలను మన తెలంగాణ రాష్ట్ర ప్రజలు వినాలా? విని నమ్మాలా ? అంటూ మంత్రి సురేఖ ప్రశ్నించారు. గత పదేండ్ల పాటు రాష్ట్ర సంపదను ఇష్టారీతిన దోచుకున్న కల్వకుంట్ల దండుపాళ్యం బ్యాచ్ నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే... విషపురుగులై... విషసర్పాలై... రాబంధులై... ఉద్వేగం పేరుతో మనల్ని ఉన్మాదులను చేసే కుట్రకు పాల్పడుతుండటం బాధాకరమన్నారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత గొడవలతో బీఆర్ఎస్ నాయకులకు ఏం మాట్లాడాలో.... ఏ విధంగా స్పందించాలో అర్థం కావడం లేదన్నారు. వేములవాడలో గోశాలకు ఈ దుస్థితికి రావడానికి కారణం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా అని బీఆర్ఎస్ నేతలు ఆత్మ సమీక్ష చేసుకోవాలన్నారు. వేములవాడ రాజన్న దగ్గర మొక్కులు మొక్కి రూ. 100 కోట్లు ఇస్తానని దేవుడిని మోసం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ లది కాదా? అని ఆమె ప్రశ్నించారు. అప్పుడు కేసీఆర్ హామీ ఇచ్చినట్లు వేములవాడకు వంద కోట్లు ఖర్చు పెడితే గోశాల కూడా బాగుపడేది కదా సురేఖ చెప్పుకొచ్చారు. కోడెల మొక్కులు, కోడెలు సమర్పించుకోవటం భక్తుల నమ్మకం, విశ్వాసాలకు సంబంధించిందన్నారు. వాటిని కూడా రాజకీయం చేయటం బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయానికి, ఆ పార్టీ నాయకుల నీచ మనస్తత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కేసీఆర్ పదేండ్ల అరిష్టపు పాలన ఇప్పటికీ వేములవాడను వెంటాడుతోందన్నారు. ఆ పాపం బీఆర్ఎస్ పార్టీని కూడా వెంటాడుతుందని అందుకే ఆ పార్టీలో లుకలుకలు తెరపైకి వస్తున్నాయన్నారు. తమ నాయకు రేవంత్ రెడ్డి అన్న సీఎం అయ్యాక వేములవాడకు మాస్టర్ ప్లాన్ ఆమోదించుకున్నామని, వేములవాడ అభివృద్ధికి నిధులు ఇచ్చామన్నారు. రాజన్న టెంపుల్ విస్తరించేందుకు వేగంగా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఒక్కో నెలలో భక్తులు ఎక్కువ సంఖ్యలో కోడెలను సమర్పిస్తారని, ఇది అక్కడ అందరికీ తెలిసిందేనని, కొన్నిసార్లు అనారోగ్యంతో ఉన్న కోడెలను భక్తులు ఆలయం వద్ద వదిలేసి వెళుతారని వాటిని కూడా సంరక్షించిన బాధ్యత ఆలయంపై ఉంటుందని అన్నారు. ఆ క్రమంలో జరిగిన పరిణామాలపై రాద్ధాంతం, రాజకీయం చేయడం శోచనీయమని మంత్రి పేర్కొన్నారు. గోశాలలో కోడెలకు స్థలం చాలని పరిస్థితి వచ్చిందని మంత్రి గుర్తు చేశారు. కోడెలు జబ్బు పడ్డప్పుడు, వాటి సంరక్షణకు 12 మందితో పశువైద్య అధికారుల బృందాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి రోజూ సరిపడేంత పచ్చి గడ్డి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోవులను కాపాడాలని, గోశాలలను అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు. గత పదేండ్లలో ఎప్పుడైనా బీఆర్ఎస్ ప్రభుత్వం గోశాల మీద సమావేశం పెట్టిందో లేదో ఫాంహౌసులో పడుకున్న కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పాలని నిలదీశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో ఎన్కేపల్లిలో గోశాల ఏర్పాటు చేయాలని ఇటీవలే అధికారులకు ముఖ్యమంత్రి రేవంతడ్డి ఆదేశాలు కూడా జారీ చేశారన్నారు. వేములవాడలో కూడా సువిశాలమైన గోశాల ఏర్పాటు చేద్దామని, అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి తమకు సూచించారన్నారు. తమ అధికారులు, తామంతా అదే పని మీద ఉన్నారన్నారు. తమ ప్రజా ప్రభుత్వాన్ని నిందించే ముందు బీఆర్ఎస్ పదేండ్ల దుర్మార్గాన్ని, దయ్యాల పాలనపై ఆత్మ విమర్శ చేసుకోవాలని భక్తుల విశ్వాసాలు, దేవుళ్లపై రాజకీయ కుట్రలు మానుకోవాలన్నారు. ఎములాడ రాజన్న విషయంలో గానీ.... కోడెల విషయంలో గానీ... తమ ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఘటనపై స్థానిక కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను వెంటనే ఘటనాస్థలికి వెళ్ళి పరిశీలించేందుకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి ఆయన నివేదించగా... తాము కోడెల రక్షణకి చర్యలు సైతం తీసుకున్నామన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈ పండుగ ప్రజలందరి మధ్య శాంతి, సామరస్యం, ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ మనకు త్యాగం యొక్క గొప్పతనంతో పాటు నిరుపేద ప్రజల పట్ల దయను గుర్తు చేస్తుందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా, మనం ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, సమాజంలో ప్రేమను, ఆనందాన్ని పంచుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ పండుగ వారి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని ,పండుగ సందర్భంగా, సామరస్యపూర్వక వాతావరణంలో పండుగను జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు పరామర్శించారు. మధ్యాహ్నం ఆసుపత్రికి చేరుకున్న మంత్రి.. మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి నిన్నటి కంటే మెరుగ్గా ఉందని పేర్కొన్నారు. ఆయన తనకు సన్నిహితుడని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

● పేదలు ఉన్న చోటే జీ+3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం
● గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు ● తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల పట్ల ప్రత్యేక దృష్టితో పథకాలు అమలవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, పేదలు నివసించే ప్రాంతాల్లో జీవనోపాధికి ఆటంకం లేకుండా జీ+3 మోడల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా ఆదివాసీలకు నివాస హక్కు కల్పించడమే కాకుండా, వారు జీవించేందుకు అవసరమైన వనరులను అందుబాటులో ఉంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు పథకం కార్యరూపం దాల్చనుంది. ఈ క్రమంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు ఐటిడిఎ పరిధిలోని చెంచు, కొలం, తోటి, కొండరెడ్ల గిరిజనుల కోసం 13,266 ఇండ్లను మంజూరు చేశారు. అంతేకాక, రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాల్లో ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేసినట్టు మంత్రి తెలిపారు. మొత్తం కలిపి ఇప్పటివరకు గిరిజనులకు 22,016 ఇండ్లు మంజూరైనట్టు వెల్లడించారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం పునఃప్రారంభం ద్వారా గిరిజనులకు పెద్దఎత్తున లబ్ధి చేకూరనుంది. ఇది వారి స్థిర నివాస కలను నెరవేర్చడమే కాక, భవిష్యత్ తరాలకు భద్రతను కల్పించనున్నది.

# కాంగ్రెస్ నేత సుప్రీంలో పిటిషన్
# కేటీఆర్‌కు నోటీసులు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు(కేటీఆర్) కు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్పై కేటీఆర్ చేసిన 25 వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం పిటీషన్ను విచారించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ ఆరోపణలు చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో కుంభకోణం చేశారంటూ గతంలో మాజీ మంత్రి ఆరోపణలు గుప్పించారు. దీంతో కాంగ్రెస్ సర్కార్పై కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలో ఉట్నూరు పోలీస్స్టేషన్లో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్పై నమోదైన ఎఫ్ఐఆర్ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణమ్మ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. పిటీషన్పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# ఉద్యోగులకు బాసటగా ప్రజా ప్రభుత్వం..!

● దీర్ఘకాలంగా పెండింగ్ సమస్యలకు మోక్షం ● రెండు డీఏల చెల్లింపుకు అంగీకారంతో ఊరట ● ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటుతో లాభం ● త్రిసభ్య కమిటీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలను సైతం పరిశీలించాలి ● ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ● మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు ● క్యాబినేట్ నిర్ణయాల పట్ల సీఎం, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు ● మీడియా సమావేశంలో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర కాబినేట్ ఉద్యోగుల విషయంలో గురువారం తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెండు డీఏల చెల్లింపు, ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రతి నెల రూ. 700 కోట్ల విడుదల, ఎన్నికల సమయంలో జరిగిన బదిలీ అయిన ఉద్యోగులు సొంత జిల్లాలకు తిరిగి వెళ్లేలా, తదితర అంశాలపై తీసుకున్న నిర్ణయాల పట్ల సీఎం రేవంతడ్డికి, మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలను తెలిపారు.

నాంపల్లి సీసీఎల్ఏ కార్యాలయం ప్రాంగణంలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. దీంతోనే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఛైర్మన్గా నవీన్మిట్టల్ సారధ్యంలో త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపడమే కాకుండా వినతులను తీసుకుందన్నారు.

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంటిజెంట్ ఉద్యోగులు మరియు పెన్షనర్ల సమస్యలను పరిగణలోకి తీసుకుని ఆమోదించిన తీర్మానాలను మూడు విభాగాలుగా చేసి అత్యవసర, ఆర్థికేతర, ఆర్థిక సమస్యలు అధికారులకు వివరించడం జరిగిందన్నారు.

ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ పునరిద్ధంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 317 ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరామన్నారు. ఇదే కాకుండా ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు.

రూ. 10 లక్షల లోపు బిల్లులను ఈ-కుబేర్ ద్వారా క్లియరెన్స్ చేయాలని కోరామన్నారు. దీనికి ప్రభుత్వం ప్రతి నెలలో రూ. 700 కోట్లు క్లియర్ చేసేందుకు అంగీకారం తెలిపిందన్నారు. ఇది ప్రతి ఉద్యోగికి ఎంతో లాభమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా క్యాష్లెస్ వైద్య చికిత్స అందించేందుకు అత్యుత్తమ ఆరోగ్య పథకం కోసం ట్రస్ట్ను ఏర్పాటు చేయనుందన్నారు. ఈ ట్రస్ట్లో ఉన్నతాధికారులు, ఉద్యోగులే సభ్యులుగా ఉండే విధంగా రూపొందించడంతో ఇబ్బందులు తలెత్తవన్నారు.




సాధారణ బదిలీలు, మరియు సాధారణ ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని కోరామన్నారు. దీనిపై కూడా కాబినేట్ సానుకూలంగా స్పందించడంతో చాలా మంది ఉద్యోగులకు లాభం జరుగుతుందన్నారు.

మరో కొన్ని అంశాలను కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. వాటిలో ప్రధానంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి, ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) పునరుద్ధరణ చేయాలన్నారు. జీ.ఓ. 317 ప్రకారం, అంతరజిల్లా దంపతుల కేసులను భవిష్యత్తులో ఖాళీల్లో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సీనియారిటీ ఆధారంగా ఇతర జోన్లు/జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను, వారు ముందుగా పనిచేసిన ప్రాంతాలలో భవిష్యత్లో వచ్చే ఖాళీల్లో తిరిగి తీసుకోవాలని కోరారు.

**మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు..**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సైతం రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి క్యాబినేట్ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు.



సమావేశంలో జేఏసీ కో- ఛైర్మన్లు కె. రామకృష్ణ(తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్. రాములు(తెలంగాణ తహసీల్దార్ల సంఘం), కె.హన్మంత్ రావు(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, దేవేందర్(తెలంగాణ కమర్షియల్ టాక్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), జి.కృష్ణాకర్ (తెలంగాణ వ్యవసాయ అధికారుల అసోసియేషన్), కె. రాములు(తెలంగాణ అగ్రికల్చర్ డాక్టర్ల అసోసియేషన్), బాణాల రాంరెడ్డి(తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, డా.జి. నిర్మల(తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్, అశ్వధామారెడ్డి
తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎల్. దర్శన్ గౌడ్(తెలంగాణ ఉద్యోగుల యూనియన్), డా. కత్తి జనార్ధన్(తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్), హబీబ్ మస్తాన్(తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం), గరికే ఉపేందర్ రావు(తెలంగాణ ల అసోసియేషన్), ఎస్.వి. సుబ్బయ్య(తెలంగాణ న్యాయ విభాగ ఉద్యోగుల సంఘం), మహిపాల్ రెడ్డి(సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్, ఊదరి గోపాల్( ఉద్యోగుల యూనియన్), పీహెచ్. రవి(తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ (డిఆర్) సంఘం), ఎస్. నర్సింలు(రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, రొక్కం దేవిక(తెలంగాణ వైద్య ఆరోగ్య మహిళా ఉద్యోగుల సంఘం), బి. సుదర్శన్ గౌడ్(తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ అధికారుల సంఘం), ఎం. చంద్ర శేఖర్ గౌడ్( ఉపాధ్యాయ సంఘం), కొంగల వెంకట్(, ఉపాధ్యాయ సంఘం), కె. సాయిరెడ్డి(తెలంగాణ వైద్య పబ్లిక్ హెల్త్ ఉద్యోగుల యూనియన్, పి. లక్ష్మయ్య(తెలంగాణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ), ఎస్. నర్సింలు(రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, ఆవుల సైదులు(తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఉద్యోగులు, టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ , శిరందాసు రాందాస్(ప్రథమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం, డా. రామకృష్ణ(తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ సంఘం), ఎస్. హరి కిషన్(గిరిజన ఉపాధ్యాయుల సంఘం, కె. సందీప్ కుమార్(తెలంగాణ ఉద్యోగుల సంఘం), మహమ్మద్ మోహినుద్దీన్(మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఆర్. కిరణ్ కుమార్(టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం), శ్రీకాంత్(తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సంఘం), హేమలత(తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఉద్యోగుల సంఘం), జి. మహేష్ కుమార్(తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అసోసియేషన్), సుగంధిని, ఎస్. వివేక్(స్పేస్ ఫోరం), తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పడంలో మంత్రి ఉత్తమ్ నెం.1

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశం పెట్టి నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధామే అని.. గ్లోబల్ బతికుంటే, ఉరివేసుకుని చనిపోయేవాడంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాఫ్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి అయోగ్ మీటింగ్లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు.

suryachitramagazine@gmail.com

హైదరాబాద్
శనివారం
7 జూన్ 2025



సూర్య సినిమా

# అఖిల్ బ్యాచిలర్ లైఫ్‌కు స్వస్తి



టాలీవుడ్ హీరో నాగార్జున కొడుకు అక్కినేని అఖిల్ తన బ్యాచిలర్ లైఫ్‌కు స్వస్తి చెప్తూ వివాహ బంధంలోకి అడుగు పెట్టాడు. శుక్రవారం తెల్లవారు ఝూ మున మూడు గంటలకు వేద మంత్రాల సాక్షిగా అఖిల్ తన ప్రేయసి జైనబ్ మెడలో మూడు ముళ్లు వేశాడు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నాగార్జున నివాసంలో వీరి పెళ్లి ఎంతో ఘనంగా జరిగింది. అయితే ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులతో సహా అత్యంత సన్నిహితులు మాత్ర మే హాజరయ్యారు. వారిలో మెగాస్టార్ చిరంజీవి- సురేఖ, రామ్ చరణ్- ఉపాసన దంపతులతో పాటూ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో సుమంత్, శర్వానంద్ కూడా పెళ్లికి హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. పెళ్లి తర్వాత జరిగిన బరాత్ లో హీరో నాగ చైతన్య ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నాడు. ప్రస్తుతం ఆ బరాత్‌కు సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కాగా జూన్ 8న అక్కినేని కొత్త జంటకు అన్నపూర్ణ స్టూడియోలో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు నాగార్జున. ఎంతో గ్రాండ్‌గా జరగనున్న ఈ రిసెప్షన్ కార్యక్రమానికి సినీ, రాజకీయ ప్రముఖులతో పాటూ పారిశ్రామిక వేత్తలు కూడా హాజరుకానున్నారు. గతేడాది నవంబర్ లోనే అఖిల్- జైనబ్‌ల ఎంగేజ్‌మెంట్ జరిగినప్పటికీ అదే టైమ్‌లో నాగచైతన్య- శోభిత పెళ్లి పనులు మొదలవడంతో అఖిల్ పెళ్లిని వాయిదా వేశారు. హైదరాబాద్ లోనే పుట్టిన జైనబ్ రవ్‌జీ ఓ ఆర్టిస్ట్.

# ముసుగు వెనకున్న 'మిత్ర మండలి'



బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం నుంచి ఇటీవల ప్రీ లుక్ విడుదలైంది. ముసుగు అవతారాలలో ఉన్న నటులు ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలో కలిగింది. దీని గురించి సామాజిక మాధ్యమాల్లో కూడా తెగ చర్చ జరిగింది. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ తో కూడిన ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు నిర్మాతలు. ఈ చిత్రానికి "మిత్ర మండలి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ తో పాటు, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా విడుదలైంది. ఫస్ట్ లుక్ అందరి అంచనాలను అందుకునేలా కట్టిపడేసేలా ఉంది. ఈ పోస్టర్ నీలిరంగు ముసుగుల వెనుక ఉన్న గ్యాంగ్ ను పరిచయం చేసింది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అపరిమిత వినోదాన్ని అందించడానికి ఈ గ్యాంగ్ సిద్ధమవుతోంది. సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. "మిత్ర మండలి" చిత్రంతో తెలుగులోకి అరంగేట్రం చేస్తుండటం విశేషం. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక.. ఇటీవల 'మిషన్ ఇంపాజిబుల్ – ది ఫైనల్ రెకనింగ్' కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచారు. అద్భుతమైన నటన, కామిక్ టైమింగ్, భిన్నమైన పాత్రల ఎంపికతో ప్రియదర్శి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయనకు 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా వంటి ప్రతిభగల నటులు తోడయ్యారు. ఈ నలుగురు కలిసి 'మిత్ర మండలి'తో అద్భుతమైన వినోదాన్ని అందిస్తారు అనడంలో సందేహం లేదు.

# "కలివి వనం" టీజర్ లాంచ్

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్ గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు నిర్మించారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్ర టీజర్ ను హైదరాబాద్ లో విడుదల చేశారు.. ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులు జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ,జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. వైస్ ప్రెసిడెంట్ వై. జె రాంబాబు , గద్దర్ తెలంగాణ



ఫిల్మ్ అవార్డు జ్యూరీ మెంబెర్ లక్ష్మి నారాయణ, సినీజోష్ సీఈఓ రాంబాబు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ, దుష్చర్ల సత్యనారాయణల చేతుల మీదుగా చిత్ర టీజర్ ను గ్రాండ్ గా విడుదల చేశారు. అనంతరం దుష్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ – పంచభూతాల్లాగే చెట్టు కూడా ప్రకృతి మాత. పంచభూతాలతో పాట ఆ చెట్టు తల్లి ఆశీస్సులు ఈ చిత్రానికి ఉండాలి. వనాలు బాగుంటే జనాలు బాగుంటారు. నాకు కూడా చెట్లంటే ఇష్టం. అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం అన్యాయం. "కలివి వనం" చిత్రంతో పర్యావరణం గురించి మంచి సందేశం ఇచ్చారు. ఈ సినిమా మన సమాజానికి ఒక మార్గం వేయాలి, పర్యావరణ రక్షణ గురించి మన ప్రజల్లో ఆలోచన రేకెత్తించాలి అన్నారు. నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ – సామాజిక స్పృహతో చేసిన సినిమా "కలివి వనం". బలగం చిత్రంతో నాకు ఎంత పేరొచ్చిందో ఈ చిత్రానికి కూడా అలాంటి గుర్తింపే వస్తుందని ఆశిస్తున్నా. సినిమాలో నటించేప్పుడు మా డైరెక్టర్ గారు తనకు కావాల్సిన ఔట్ పుట్ వచ్చేవరకు పనిచేయించారు అన్నారు.

# హరిహరవీరమల్లు చరిత్ర సృష్టించడానికి సిద్ధం

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో 'హరి హర వీర మల్లు' ఒకటి. ఈ చిత్ర విడుదల గురించి జరుగుతున్న ప్రచారాలు, పెరుగుతున్న ఊహాగానాలు నేపథ్యంలో నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. "అచంచలమైన ఓపిక మరియు నమ్మకంతో 'హరి హర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన జూన్ 12వ తేదీకి చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాము. అయినప్పటికీ ఆ తేదీకి చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురాలేకపోతున్నామని తెలియజేస్తున్నాము. కష్టమైనయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యొక్క ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మరింత గొప్పగా మల చాలనేదే మా ప్రయత్నం. ప్రతి ఫ్రేమ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాము. అందుకే మేము మరి కొంత సమ యం తీసుకుంటున్నాము. మీ ఎదురుచూపులకు బహుమ తిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాము."
మరోవైపు, సామాజిక మాధ్యమాల్లో 'హరి హర వీరమల్లు' చిత్రం గురించి తప్పుడు వార్తలు ప్రచారమవ్వడం మేము గమనించాము. చాలామంది తమకు తోచినది రాసేస్తున్నారు. ధృవీకరించని వార్తలను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని మేము ప్రతి ఒక్కరినీ కోరుతున్నాము. దయచేసి మా అధికారిక హ్యాండిల్స్ ద్వారా మాత్రమే సినిమాకి సంబంధించిన అప్డేట్ల కోసం వేచి ఉండండి. అప్పటి వరకు, ఎటువంటి ప్రచారాలను నిజమని భావించకండి.



## పూజా కార్యక్రమాలతో "బ్యాచిలర్స్ ప్రేమకథలు"



యస్.యం. 4 ఫిలిమ్స్ బ్యానర్ పై గీత సింగ్, కార్తీక్ , కాశీ మదన్, ఇషాని, చలానా అగ్నిహోత్రి, శృతి లయ నటీ నటులుగా యం.యన్. వి సాగర్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం "బ్యాచిలర్స్ ప్రేమ కథలు". ఈ చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లో ఘనంగా జరుపుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన ప్రముఖ దర్శకులు వి. సముద్ర కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ దర్శకులు వీర శంకర్ క్లాప్ ఇచ్చారు. అనంతరం చిత్ర యూనిట్ ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్ర దర్శక, నిర్మాత, సాగర్ మాట్లాడుతూ.. ఇంతకుముందు నేను తీసిన "కాలం రాసిన కథలు" సినిమాకు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఆ ఉత్సాహంతో దానికి సీక్వెల్ గా "బ్యాచిలర్స్ ప్రేమ కథలు సినిమా తీస్తున్నాను" ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు మంచి షోషల్ మెసేజ్ ఇవ్వబోతున్నాను. అలాగే ఇందులో కూడా నూతన నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాను. ఈ నెలలో షూటింగ్ స్టార్ట్ చేసుకుంటున్న ఈ సినిమాను త్వరలో షూటింగ్ పూర్తి చేసుకొని 2025 లోనే విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

## శుభశ్రీ నిశ్చితార్థ వేడుక, మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ లాంచ్



ప్రముఖ నిర్మాత అజయ్ మైసూర్, నటి, బిగ్ బాస్ 7 ఫేమ్ శుభశ్రీ నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖల నటులు సాయికుమార్, యువ హీరో సోహైల్, బిగ్ బాస్ షో కంటెస్టెంట్స్ తో పాటు పలువురు సెలబ్రిటీలు పాల్గొని ఈ నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంగేజ్ మెంట్, మెహందీ, సంగీత్, రిసెప్షన్ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకలో అజయ్ మైసూర్, శుభశ్రీ కలిసి చేసిన మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ ను లాంఛ్ చేశారు. సాయి కుమార్ వాయిస్ తో ఈ పాట ప్రారంభం కావడం ఆకర్షణగా నిలిచింది. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ ను సిద్ధార్థ్ వాట్కిన్స్ స్వరపర్చి సింగర్ సాహితీ చాగంటితో కలిసి పాడారు. ఈ పాట రూపకల్పన సమయంలోనే వీరి మనసులు కలిసి ప్రేమించుకున్నారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాలని నిశ్చయించుకున్నారు. జూలైలో అజయ్ మైసూర్, శుభశ్రీ వివాహం ఆస్ట్రేలియాలో జరగనుంది. ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో సాయికుమార్ మాట్లాడుతూ.. అజయ్ మైసూర్ నాకు మంచి మిత్రులు. మా ఇంటికి వచ్చి వారి ఎంగేజ్ మెంట్ కోసం ఆహ్వానించారు. ఈ జంట చిరకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా అని శుభాకాంక్షలు అందజేశారు. హీరో సోహైల్, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ ఫ్రెండ్స్, ఇతర సెలబ్రిటీలు ఈ ఎంగేజ్ మెంట్ వేడుకల్లో సందడి చేశారు. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ కు పనిచేసిన టీమ్ కూడా ఈ వేడుకల్లో పాల్గొని పాట పాడి వీక్షకులను అలరించారు.

## మధురమైన రొమాన్స్‌తో జోరుగా హుషారుగా షికారు పోదమ

క్రేజీ యువ కథానాయకుడు సంతోష్ శోభన్, అందాల భామ ,ఫల్గుణి ఖన్నా జంటగా జి .సుభాష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం "జోరుగా హుషారుగా షికారు పోదమ ". తొలికాపీతో సహా అన్ని కార్యక్రమాలనుపూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైందని త్రిపుర క్రియేషన్స్ అధినేత చిత్రం ,వరల్డ్ నెగటివ్ హక్కుదారుడు మురళీకృష్ణ వంకాయలపాటి తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, "ఇది మధురమైన రొమాంటిక్ కామెడీగా సాగుతుంది. ఇంకా చెప్పాలంటే...లైట్ హార్టెడ్ ట్రావెల్ మ్యూజికల్ లవ్ స్టోరీ. చూస్తున్నంత సేపు హాయిగా నవ్వుకుంటుంది. ఇండియా మొత్తం చుట్టి వచ్చినట్టుగా ఉంటుంది.. సంతోష్ శోభన్ కు కెరీర్ పరంగా మరింత మంచి పేరు తెచ్చిపెడుతుంది. కనువిందు చేసే సినిమాటోగ్రఫీ, వీనులవిందైన సంగీతం చిత్రానికి ఓ ఆకర్షణగా నిలుస్తాయి. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని చెప్పారు.



## డకాయిట్ జూన్ 8 నుంచి క్రూషియల్ షెడ్యూల్ ప్రారంభం

అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్‌తో అదిరిపోయింది. నేషనల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా అడివి శేష్ డకాయిట్ కోసం డబ్బింగ్ టెస్ట్ పూర్తి చేశారు. దీనికి సంబంధించిన ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. అలాగే టీం జూన్ 8 నుంచి క్రూషియల్ షూటింగ్ షెడ్యూల్ ని ప్రారంభించనున్నారు. ఈ షెడ్యూల్ లో కీలక సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్ ను షేక్ చేస్తొందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.



## మోగ్లీ 2025 15 రోజుల భారీ క్లైమాక్స్ షెడ్యూల్ పూర్తి

తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మారేడుమిల్లిలో బిగ్ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేశారు. 15 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్ లో మ్యాసీవ్ యాక్షన్ సీక్వెన్సలని షూట్ చేశారు. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ లో రోషన్ కనకాల చాలా రిస్క్ తీసుకుని యాక్షన్ స్టంట్స్ ని పెర్ఫార్మ్ చేశారు. ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా వుండబోతున్నాయి. మారేడుమిల్లిలో మూడో షెడ్యూల్ పూర్తి చేశారు. ఇంకొక్క షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. ఈ నెలలోనే టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాలో విజువల్స్, యాక్షన్ హైలెట్ గా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో మ్యూజిక్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. 'మోగ్లీ' ఆల్బమ్, బ్యాగ్రౌండ్ స్కోర్ అవుట్ స్టాం డింగ్‌గా ఉండబోతుంది. ఆడియన్స్‌కి చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044